https://siddipettimes.com

# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక



తిరుమలలో శ్రీవాణి టికెట్లపై దర్శనం.. ఏ రోజుకు ఆ రోజే 2లో..

సంపుటి - 02 | సంచిక -73 | తెలంగాణ | గురువారం | తేదీ: 31.07.2025 | ఎడిటర్ : మదూరి శ్రీరామ్ | పేజీలు 8 | వెల రూ.3



నిసార్ ఇస్రో

జీఎస్ఎల్వీ ఎఫ్16 ప్రయోగం

## విజయవంతం

- నిర్దేశిత కక్ష్యలోకి చేరిన భూపరిశీలన ఉపగ్రహం
- ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన తొలి శాటిలైట్

2లో..

శ్రీహరి కోట : అమెరికా, భారత్ సంయుక్తంగా చేపట్టిన తొలి అంతరిక్ష ప్రయోగం 'నిసార్' విజయవంతమైంది. బుధవారం సాయంత్రం 5.40 గంటలకు ఆంధ్రప్రదేశ్ శ్రీహరికోటలోని అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించిన జీఎస్ఎల్వీ ఎఫ్-16 రాకెట్ నిప్పులు వెదజల్లుతూ నింగిలోకి దూసుకెళ్లింది. సుమారుగా 2,393 కిలోగ్రాముల బరువున్న 'నిసార్'ను భూమికి 745 కిలోమీటర్ల కక్ష్యలో ప్రవేశపెట్టినట్టు ఇస్రో తెలిపింది.





కీలకమైన మైలురాయిగా

**నిలిచిపోతుంది**

సీఎం రేవంత్ రెడ్డి 2లో..

# కొత్తగా మరో డిస్కం..

## విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- మరో డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలన్న ముఖ్యమంత్రి
- విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం సంస్కరణలు చేపట్టాలన్న సీఎం
- రుణాలపై పది శాతం వరకు వడ్డీలు చెల్లిస్తూ డిస్కంలు డీలా పడ్డాయన్న వెల్లడి

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జులై 30:

రాష్ట్రంలో మరో విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉండగా, మరో డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి, ప్రభుత్వ విద్యా సంస్థలకు, గృహ జ్యోతి పథకానికి ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో బుధవారం విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం సంస్కరణలు చేపట్టాలన్నారు. కొత్త డిస్కం ఏర్పాటు వల్ల ఇప్పుడున్న పంపిణీ సంస్థల పనితీరు మెరుగుపడి, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కంల పునర్ వ్యవస్థీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడున్న రుణభారం తగ్గించాలన్నారు. రుణాలపై పది శాతం వరకు వడ్డీలు చెల్లిస్తూ డిస్కంలు డీలా పడ్డాయన్నారు. తక్కువ వడ్డీలు ఉండేలా రుణాలను రీస్ట్రక్చర్ చేసుకునేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. 2లో..



# 25 శాతం సుంకాలు..

- భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాంబ్
- రష్యాతో వ్యాపారం చేస్తున్నందుకు అదనంగా జరిమానా కూడా...
- ఆగస్టు 1 నుంచి అమల్లోకి నిర్ణయాలు
- మోదీ ప్రభుత్వ ఘోర వైఫల్యం... మండిపడ్డ కాంగ్రెస్, విపక్షాలు
- దేశ ప్రయోజనాలను కాపాడతాం: కేంద్రం

2లో..

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంత న్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు.



గొర్రెల స్కామ్ కేసు..

## మాజీ మంత్రి తలసాని ఓఎస్డీని అదుపులోకి తీసుకున్న ఈడీ

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జులై 30:

గొర్రెల స్కామ్ కేసులో మాజీ మంత్రి తలసాని ఓఎస్డీ కళ్యాణ్ ఈడీ అదుపులోకి తీసుకుంది. కళ్యాణ్ ఇంట్లో సోదాలు అనంతరం నేరుగా ఈడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, కాంట్రాక్టర్ మొయినుద్దీన్ తోకలిసి అక్రమాలకు పాల్పడినట్లు తేల్చారు. రూ. 700 కోట్లు స్కామ్ జరగడంతో మనీ లాండరింగ్ కోణంలో విచారణ చేస్తున్నారు. ఈడీ కార్యాలయంలో కళ్యాణ్‌ను ప్రస్తుతం విచారిస్తున్నారు. నగదు లెక్కింపు మెషిన్లు తీసుకెళ్లిన ఈడీ అధికారులు లెక్కింపు చేపడుతున్నారు.. నగదుతో పాటు పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. 2లో..

## సృష్టి టెస్ట్ ట్యూబ్ కేసులో అనాథగా మారిన శిశువు



- తమ వద్ద శిశువును ఉంచుకునేందుకు రాజస్థాన్ దంపతులు ఇష్టపడడం లేదు
- బయోలాజికల్ పేరెంట్స్ అరెస్టు

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జులై 30:

సృష్టి టెస్ట్ ట్యూబ్ కేసులో శిశువు అనాథగా మారింది. శిశువును ఉంచుకునేందుకు రాజస్థాన్ దంపతులు ఇష్టపడడం లేదు వారి ఫిర్యాదుతో బయోలాజికల్ పేరెంట్స్ అరెస్టు అయ్యారు. 2లో..



# రష్యాను వణికించిన భారీ భూకంపం

- రిక్టర్‌స్కేలుపై 8.8గా భూకంప తీవ్రత
- పసిఫిక్ మహా సముద్రంలోని అన్ని దేశాలకు సునామీ హెచ్చరికలు జారీ
- రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ అలలు
- భయంతో పరుగులు తీసిన ప్రజలు



టోక్యో : రష్యాకు తూర్పు ప్రాంతంలో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. దీంతో పసిఫిక్ మహాసముద్రంలోని దాదాపు అన్ని దేశాలకు సునామీ ముప్పు ఏర్పడింది. భూకంపం, సునామీ కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినట్టు ఎటువంటి సమాచారం వెలువడలేదు. సునామీ తీవ్రస్థాయిలో వచ్చే ప్రమాదం ఉన్నందున సముద్ర తీర ప్రాంతాలకు కనీసం ఒకరోజు దూరంగా ఉండాలని అధికారులు ఆయా దేశాల ప్రజలను హెచ్చరించారు. రష్యా కు తూర్పున ఉన్న కామ్‌చట్కా ద్వీపకల్పంలో 8.8 తీవ్రతతో భూకంపం సంభవించినట్టు జపాన్ వాతావరణశాఖ వెల్లడించింది. రష్యాలో ఇంత తీవ్రతతో భూకంపం రావడం ఇదే మొదటిసారి. భూకంపం కారణంగా వచ్చిన సునామీ ప్రభావంతో కామ్‌చట్కా ఉపఖండంలోని నౌకాశ్రయాలతోపాటు జపాన్ తీరం, అమెరికాలోని హవాయి రాష్ట్ర తీరప్రాంతాలు సముద్రపు నీటిలో మునిగిపోయాయి. 2లో..

# 12 అట్ట పెట్టెల్లో 11 కోట్ల నోట్ల కట్టలు!

## లిక్కర్ స్కామ్ సొమ్ము 11 కోట్లు సీజ్

- ఇంత భారీ నగదు పట్టుబడటం దేశ చరిత్రలోనే తొలిసారి
- హైదరాబాద్ సమీపంలోని ఫామ్‌హౌసలో స్వాధీనం
- దుబాయ్ నుంచి వస్తుండగా శంషాబాద్‌లో ఏ-40 వరుణ్ అరెస్ట్... అతడిచ్చిన సమాచారంతో సోదాలు
- ఫామ్‌హౌస్ యజమాని కసిరెడ్డి మిత్రుడే
- విజయవాడకు నగదు, వరుణ్ తరలింపు
- ఏసీబీ కోర్టుకు సిట్ సమాచారం



సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జులై 30:

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైసీపీ మద్యం ముఠా కొల్లగొట్టిన ముడుపుల సొత్తులో రూ.11 కోట్లను సిట్ అధికారులు సీజ్ చేశారు. మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం ఇదీ.. హైదరాబాద్ శివారు శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫామ్‌హౌస్‌లో ఈ అక్రమ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో భారీ ఎత్తున నగదు పట్టుబడటం ఇదే మొదటిసారి. 2లో..

# తిరుమలలో శ్రీవాణి టికెట్లపై దర్శనం.. ఏ రోజుకు ఆ రోజే

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జులై 30:**

శ్రీవాణి టికెట్లపై శ్రీవారి దర్శన విధానంలో తితిదే మార్పులు చేసింది. ప్రస్తుతం శ్రీవాణి టికెట్ పై దర్శనానికి మూడు రోజులు పడుతోంది. ఇకపై ఏ రోజు టికెట్ తీసుకుంటే ఆరోజే దర్శనానికి తితిదే వీలు కల్పించనుంది. ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఉదయం ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి టికెట్ పొందిన భక్తులు.. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1 వద్ద రిపోర్టు చేయాల్సి ఉంటుంది. నవంబర్ 1వ తేదీ నుంచి తితిదే దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనుంది. శ్రీవాణి టికెట్ల జారీలో ఎలాంటి మార్పు లేదని తితిదే అధికారులు స్పష్టం చేశారు. యథావిధిగా తిరుమలలో ఉదయం 10గంటల నుంచి మొదటి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యతగా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి టికెట్లు పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకు దర్శనం కల్పిస్తామని తితిదే అధికారులు తెలిపారు.

# రష్యాను వణికించిన భారీ భూకంపం

- రిక్టర్‌స్కేలుపై 8.8గా భూకంప తీవ్రత
- పసిఫిక్ మహా సముద్రంలోని అన్ని దేశాలకు సునామీ హెచ్చరికలు జారీ
- రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ అలలు
- భయంతో పరుగులు తీసిన ప్రజలు

**టోక్యో** : రష్యాకు తూర్పు ప్రాంతంలో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. దీంతో పసిఫిక్ మహాసముద్రంలోని దాదాపు అన్ని దేశాలకు సునామీ ముప్పు ఏర్పడింది. భూకంపం, సునామీ కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినట్లు ఎటువంటి సమాచారం వెలువడలేదు. సునామీ తీవ్రస్థాయిలో వచ్చే ప్రమాదం ఉన్నందున సముద్ర తీర ప్రాంతాలకు కనీసం ఒకరోజు దూరంగా ఉండాలని అధికారులు ఆయా దేశాల ప్రజలను హెచ్చరించారు. రష్యా కు తూర్పున ఉన్న కామ్‌చట్కా ద్వీపకల్పంలో 8.8 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు జపాన్ వాతావరణశాఖ వెల్లడించింది. రష్యాలో ఇంత తీవ్రతతో భూకంపం రావడం ఇదే మొదటిసారి. భూకంపం కారణంగా వచ్చిన సునామీ ప్రభావంతో కామ్‌చట్కా ఉపఖండంలోని నౌకాశ్రయాలతోపాటు జపాన్ తీరం, అమెరికాలోని హవాయి రాష్ట్ర తీరప్రాంతాలు సముద్రపు నీటిలో మునిగిపోయాయి. మూడు మీటర్ల కన్నా ఎత్తయిన అలలు వరుసగా దాడి చేశాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తీర ప్రాంత ప్రజలు ఎత్తయిన ప్రదేశాలవైపు పరుగులు తీయడంతో అనేక దేశాల్లో ట్రాఫిక్ స్తంభించిపోయింది. హవాయి రాజధానిలో రోడ్లపై కార్లు, వాహనాలు కొన్ని గంటలపాటు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రష్యాలో పలు భవనాలు కంపించడంతో ప్రజలు భయంతో పరుగులు తీశారని, దీంతో పలువురు గాయపడ్డారని అధికారులు తెలిపారు. సునామీ ప్రభావం 24 గంటల పాటు ఉండవచ్చని, అలాస్కా, హవాయి, ఒరెగాన్ రాష్ట్రాల ప్రజలు తీరానికి దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. సునామీ తీవ్రత తగ్గడంతో జపాన్, రష్యా, అమెరికాలోని పలు ప్రాంతాల్లో హెచ్చరికలను ఉపసంహరించారు. సునామీ హెచ్చరికలతో జపాన్ పూర్తిగా స్తంభించిపోయింది. 2011లో 9.0 తీవ్రతతో వచ్చిన భూకంపం, దాంతోపాటే వచ్చిన భారీ సునామీతో జపాన్‌లోని అణువిద్యుత్తు కేంద్రం నీట మునిగిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో కొన్ని వేల మంది మరణించగా, భారీగా ఆస్తి నష్టం సంభవించింది. తాజాగా వచ్చిన భూకంప కేంద్రం కూడా జపాన్‌లోని హక్కైడోకు 250 కిలోమీటర్ల దూరంలోనే ఉండటంతో ప్రభుత్వ యంత్రాంగం ముందుగానే అప్రమత్తమైంది. పడవలు, రైళ్లు, విమానాలను కొన్ని గంటలపాటు నిలిపివేశారు. ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి తాగడానికి నీళ్లబాటిళ్లను అందించారు. సునామీ కారణంగా జపాన్‌లోని అనేక తీరప్రాంతపు పట్టణాల్లో 60 సెంటిమీటర్ల నుంచి మూడు మీటర్ల వరకు అలలు ఎగిసిపడినట్లు అధికారులు తెలిపారు. ఇక అణువిద్యుత్తు కేంద్రంలో పనిచేస్తున్న నాలుగువేల మంది సిబ్బందిని బయటకు పంపారు. ఆసియాలోని ఫిలిప్పీన్స్ నుంచి లాటిన్ అమెరికాలోని పెరూ దేశం వరకు అన్ని దేశాల్లో సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఫిలిప్పీన్స్‌లో భారీ అలలు తీరాన్ని తాకే అవకాశం ఉండటంతో ప్రజలను బీచ్‌లకు వెళ్లకుండా నిషేధం విధించారు. మెక్సికో, అమెరికాలోని కాలిఫోర్నియా తీరాలకు సునామీ కొంత ఆలస్యంగా రావచ్చని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సముద్రపు అలలు అనూహ్యమైన ఎత్తులో వచ్చి తీరాన్ని తాకవచ్చని న్యూజిలాండ్‌లో హెచ్చరించారు. ప్రజలు నీళ్లకు దూరంగా ఉండాలని చెప్పారు. ఫిజీ, సమోవా, టోంగా, మైక్రోనేషియా, సోలోమన్ దీవుల్లో కూడా సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈక్వెడార్, చిలీ, కోస్టారికా, ఫ్రెంచ్ పాలినేషియా, గవామ్, జార్విస్ దీవులు, జాన్‌స్టన్ అటోల్, మిడ్‌వే ఐలాండ్, ఆస్ట్రేలియా, కొలంబియా, ఎల్ సాల్వడార్, గ్వాటెమాల, ఇండోనేషియా, నికరాగువా, పనామా, తైవాన్, బ్రూనై, ఉత్తరదక్షిణ కొరియాలు, మలేషియా, వియత్నాం తదితర దేశాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. భూకంపం కారణంగా పసిఫిక్ మహాసముద్రంలో కల్లోలం ఏర్పడటంతో నీటి మధ్యలో ఉండాల్సిన భారీ తిమింగలాలు జపాన్‌లో తీరానికి కొట్టుకొచ్చాయి. చిబా తీరంలో తిమింగలాలు విసిరివేసినట్టు వచ్చి పడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

# 25 శాతం సుంకాలు

- భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాంబ్
- రష్యాతో వ్యాపారం చేస్తున్నందుకు అదనంగా జరిమానా కూడా...
- ఆగస్టు 1 నుంచి అమల్లోకి నిర్ణయాలు
- మోదీ ప్రభుత్వ ఘోర వైఫల్యం... మండిపడ్డ కాంగ్రెస్, విపక్షాలు
- దేశ ప్రయోజనాలను కాపాడతాం: కేంద్రం

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంత న్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. "భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు"అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు స్పష్టం చేశారు. "ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది"అంటూ ఆక్షేపించారు. అదే జరిగితే రష్యాతో వాణిజ్యం చేస్తున్నందుకు అమెరికా నుంచి జరిమానా ఎదుర్కోనున్న తొలి దేశం భారతే అవుతుంది. భారత్‌తో వర్తక ఒప్పందం నిమిత్తం అమెరికా బృందం ఆగస్టు 25 నుంచి భారత్‌లో పర్యటించనుందని కేంద్రం ప్రకటించిన మర్నాడే ట్రంప్ నుంచి అనూహ్యంగా సుంకాల పోటు నిర్ణయం వెలువడటం గమనార్హం. ఈ దెబ్బకు రూపాయి విలువ గత మూడేళ్లలో అత్యధికంగా బుధవారం ఏకంగా 89 పైసలు పతనమైంది. అమెరికా డిమాండ్లకు తలొగ్గేలా భారత్‌పై ఒత్తిడి పెంచడమే ట్రంప్ ప్రకటన ఉద్దేశమని భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో జపాన్, బ్రిటన్, యూరోపియన్ యూనియన్‌పై కూడా ట్రంప్ ఇలాంటి ఒత్తిళ్లే తెచ్చి అమెరికాకు అనుకూలంగా ఒప్పందాలు కుదుర్చుకుందని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. గతంలో చైనాపై కూడా ఇలాగే ట్రంప్ అడ్డగోలుగా టారిఫ్‌లను ప్రకటించడం, చివరికి వెనక్కు తగ్గడం తెలిసిందే. భారత చమురు దిగుమతుల్లో కేవలం 0.2 శాతంగా ఉన్న రష్యా వాటా ఉక్రెయిన్‌తో ఆ దేశం యుద్ధానికి దిగిన అనంతరం ఏకంగా 35 నుంచి 40 శాతానికి పెరిగింది. అయితే ఇప్పటికీ రష్యా నుంచి అతి పెద్ద చమురు దిగుమతిదారుగా చైనాయే నిలుస్తోంది. ఆ దేశంపై మాత్రం ట్రంప్ ఎలాంటి జరిమానాలు విధించలేదు. ట్రంప్ సుంకాల నిర్ణయంపై భారత పరిశ్రమల రంగం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ట్రంప్ ప్రకటించిన 25 శాతం సుంకాలు ఇప్పటికే అన్ని దేశాలతో పాటు భారత్‌పైనా అమల్లో ఉన్న 10 శాతం బేస్‌లైన్ టారిఫ్‌లకు అదనమా, కాదా అన్నదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. అన్ని దేశాలపై 10 శాతం టారిఫ్ ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి వచ్చింది. దీనికి అదనంగా స్టీల్, అల్యుమినియం దిగుమతులపై 50 శాతం, ఆటో రంగంపై 25 శాతం అదనపు సుంకాలను కూడా ట్రంప్ విధించారు. ట్రంప్ ప్రకటన వెలువడ్డ కాసేపటికే కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భేటీ జరిపి పరిస్థితిని సమీక్షించారు. కాగా, భారత్‌పై 25 శాతం టారిఫ్‌ల విధింపు మోదీ ప్రభుత్వ ఘోర వైఫల్యమేనంటూ విపక్షాలు దుయ్యబట్టాయి. మోదీతో స్నేహానికి ట్రంప్ ఏ మాత్రమూ విలువ ఇవ్వడం లేదనేందుకు ఇది తాజా నిదర్శనమని ఎద్దేవా చేశాయి. మోదీపై ట్రంప్ తారీఫ్ (పొగడ్తలు), హౌడీ మోడీ వంటి నినాదాలు ఎందుకూ కొరగానివని తేలిపోయిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# 12 అట్ట పెట్టెల్లో 11 కోట్ల నోట్ల కట్టలు!

- లిక్కర్ స్కామ్ సొమ్ము 11 కోట్లు సీజ్
- ఇంత భారీ నగదు పట్టుబడటం దేశ చరిత్రలోనే తొలిసారి
- హైదరాబాద్ సమీపంలోని ఫామ్‌హౌసలో స్వాధీనం
- దుబాయ్ నుంచి వస్తుండగా శంషాబాద్‌లో ఏ-40 వరుణ్ అరెస్ట్
- అతడిచ్చిన సమాచారంతో సోదాలు
- ఫామ్‌హౌస్ యజమాని కసిరెడ్డి మిత్రుడే
- విజయవాడకు నగదు, వరుణ్ తరలింపు
- ఏసీబీ కోర్టుకు సిట్ సమాచారం

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జులై 30:**

జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైసీపీ మద్యం ముఠా కొల్లగొట్టిన ముడుపుల సొత్తులో రూ.11 కోట్లను సిట్ అధికారులు సీజ్ చేశారు. మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం ఇదీ.. హైదరాబాద్ శివారు శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫామ్‌హౌస్‌లో ఈ అక్రమ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో భారీ ఎత్తున నగదు పట్టుబడటం ఇదే మొదటిసారి. అప్పట్లో వైకాపా ప్రభుత్వ పెద్దల తరఫున ముడుపుల వసూళ్ల నెట్‌వర్క్ నడిపిన రాజ్ కెసిరెడ్డి (ఏ1), అతని ప్రధాన అనుచరుడు బూనేటి చాణక్య (ఏ8).. వారి ముఠా సభ్యుడైన పురుషోత్తం వరుణ్‌కుమార్‌తో (ఏ40) ఈ సొత్తును ఫామ్‌హౌస్‌కు తరలించి అక్కడ భద్రపరిచినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. కొన్నినెలల కిందట దుబాయ్‌కు పారిపోయిన వరుణ్‌కుమార్ రెండు రోజుల కిందట భారత్‌కు తిరిగొచ్చి సిట్ ఎదుట హాజరయ్యారు. మద్యం ముడుపుల సొమ్ము ఎలా వసూలు చేసేవారు? ఎవరికి చేర్చేవారు అనే అంశాలతో పాటు ఆ సొత్తును భద్రపరిచిన డెన్ గురించి వాంగ్మూలమిచ్చారు. దాని ఆధారంగా మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ప్రత్యేక బృందాలు వరుణ్‌ను వెంటబెట్టుకుని హైదరాబాద్‌లోని ఆ డెన్‌కు వెళ్లి సొత్తు స్వాధీనం చేసుకున్నాయి. అత్యధికంగా ఆర్డర్లు పొందిన డిస్టిలరీలు, మద్యం సరఫరా కంపెనీల నుంచి రూ.3,500 కోట్లకు పైగా ముడుపులు వసూలు చేసిన వైకాపా ముఠా.. ఆ అక్రమ సొత్తంతా తొలుత హైదరాబాద్, తాడేపల్లిలోని 7 డెన్‌లలో భద్రపరిచి వివిధ మార్గాల్లో అంతిమ లబ్ధిదారుకు చేర్చింది. గతేడాది సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ఓడిపోవటంతో.. ఈ ముఠా ఆయా డెన్‌లలోని కొంత డబ్బును దర్యాప్తు సంస్థలకు ఊహకు అందని, ఉనికి కనిపెట్టలేని స్థావరాలకు తరలించింది. అందులో భాగంగా రాజ్ కెసిరెడ్డి ప్రధాన అనుచరుడైన బూనేటి చాణక్య గతేడాది జూన్‌లో 12 అట్టపెట్టెల్లో రూ.11 కోట్ల నగదును ప్యాక్ చేసి పురుషోత్తం వరుణ్‌కుమార్‌కు అందజేశాడు. వాటిని శంషాబాద్‌లోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో పరిపాలన అధికారిగా పనిచేసే ముత్యాల వినయ్‌కుమార్‌రెడ్డి (వినయ్)కి అప్పగించాలని ఆదేశించాడు. అట్టపెట్టెల్లో డబ్బులున్న విషయం వినయ్‌కుమార్‌రెడ్డికి చెప్పొద్దని, అందులో రాజ్ కెసిరెడ్డి, బూనేటి చాణక్య కార్యాలయాలకు సంబంధించిన ఫైళ్లు ఉన్నాయని మాత్రమే చెప్పాలని వరుణ్‌కు నిర్దేశించాడు. నగదుతో కూడిన ఈ అట్టపెట్టెలను వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాల కార్యాలయంలోనే భద్రపరచాలని రాజ్ కెసిరెడ్డి, చాణక్యలు భావించారు. అయితే వినయ్‌కుమార్‌రెడ్డి.. వాటిని కళాశాలకు అనుబంధంగా ఉన్న ఫామ్‌హౌస్‌లో ఓ గోదాము ఖాళీగా ఉందని అందులో పెట్టుకోవాలని సూచించారు. వరుణ్ ఆ సమాచారాన్ని చాణక్యకు చేరవేసి ఆ గోదాములోనే అట్టపెట్టెలను భద్రపరిచి వచ్చేశాడు. రెండు నెలల తర్వాత గతేడాది ఆగస్టులో సీఐడీ అధికారులు వరుణ్‌ను విచారణకు పిలిపించారు. అప్పట్లో అతను నోరు విప్పలేదు. ఈ కేసు దర్యాప్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 5న సిట్‌ను ఏర్పాటు చేయటంతో వైకాపా ముఠా అప్రమత్తమైంది. అదే నెల 8న వరుణ్‌కుమార్‌ను దుబాయ్‌కు పంపించేసింది. అతని ప్రయాణ టికెట్లు, ఇతర ఖర్చులన్నీ రాజ్ కెసిరెడ్డే భరించాడు. అప్పటి నుంచి వరుణ్ దుబాయ్‌లోనే ఉన్నాడు. తనపై రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయటానికి సిట్ రంగం సిద్ధం చేస్తుండటం, అన్నివైపుల నుంచీ ఉచ్చు బిగించటంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో వరుణ్ రెండు రోజుల కిందట భారత్‌కు వచ్చి, సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఈ అక్రమ సొత్తు గుట్టు బయటపడింది. అట్టపెట్టెల్లో భద్రపరిచిన ముడుపుల సొమ్ము ఎంతో తేల్చేందుకు సిట్ అధికారులు తమతో పాటు రెండు నగదు లెక్కింపు యంత్రాల్ని తీసుకెళ్లారు. అర్ధరాత్రి 12.30 నుంచి ఉదయం 5 గంటల వరకు ఈ లెక్కింపు ప్రక్రియ జరిగింది. తొలుత 5 అట్టపెట్టెల్లో కనిపించాయి. వెతికి చూడగా మొత్తం 12 అట్టపెట్టెలు లభ్యమయ్యాయి. వాటిలో 10 అట్టపెట్టెల్లో రూ.కోటి చొప్పున, మరో 2 అట్టపెట్టెల్లో ఒకదానిలో రూ.70 లక్షలు, మరోదానిలో రూ.30 లక్షలు దొరికాయి. ఈ నగదంతా రూ.500, రూ.200, రూ.100 నోట్లకట్టలే. ఈ అట్టపెట్టెలను సీజ్ చేసి, బుధవారం మధ్యాహ్నం విజయవాడలోని సిట్ కార్యాలయానికి తరలించారు. వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రధాన ద్వారం వద్దకు సిట్ అధికారులు చేరుకున్న విషయాన్ని సీసీ కెమెరాల్లో గమనించిన కళాశాల యాజమాన్యం వెనక గేటు వైపు నుంచి నగదు, కొన్ని పత్రాలు బయటకు తరలించినట్లు సమాచారం. ఈ కళాశాల యజమాని తీగల విజేందర్‌రెడ్డి.. కళాశాలకు ఎదురుగా తన తల్లి సులోచన పేరిట ఫామ్‌హౌస్, అందులో విలాసవంతమైన అతిథిగృహంతోపాటు గోదాము నిర్మించుకున్నారు. దీనికి మూడంచెల భద్రత ఉంటుంది. బయట వ్యక్తులు ఎవరూ లోపలికి అడుగుపెట్టలేరు. అలాంటిచోట మద్యం ముడుపుల సొత్తును ఈ ముఠా భద్రపరిచింది. అస్వస్థతకు గురైన విద్యార్థులను అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి తరలించేందుకు ఉద్దేశించిన ఇంజినీరింగ్ కళాశాల అంబులెన్స్‌ను నగదు రవాణా కోసం వినియోగించినట్లు సమాచారం. సులోచన ఫామ్‌హౌస్‌లో సోదాలకు వెళ్లిన సిట్ అధికారులు గోదాములో పాత సామగ్రి, చెక్క బీరువాల మధ్య ఖాళీగా ఉన్న కొన్ని అట్టపెట్టెలను గుర్తించారు. వాటిని తొలగించగా.. కింద నగదుతో కూడిన అట్ట పెట్టెలు బయటపడ్డాయి. ఎవరైనా ఆ అట్టపెట్టెలను చూస్తే అందులో కాగితాలో, ఫైళ్లో ఉన్నాయనుకుని వాటి జోలికే వెళ్లరు. అందుకే మద్యం ముఠా వాటిని అక్కడ భద్రపరిచినట్లు తెలిసింది.





# నిసార్ సక్సెస్..
## జీఎస్ఎల్‌వీ ఎఫ్-16 ప్రయోగం విజయవంతం

- నిర్దేశిత కక్ష్యలోకి చేరిన భూపరిశీలన ఉపగ్రహం
- ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన తొలి శాటిలైట్

**శ్రీహరి కోట** : అమెరికా, భారత్ సంయుక్తంగా చేపట్టిన తొలి అంతరిక్ష ప్రయోగం 'నిసార్' విజయవంతమైంది. బుధవారం సాయంత్రం 5.40 గంటలకు ఆంధ్రప్రదేశ్ శ్రీహరికోటలోని అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ ఎఫ్16 రాకెట్ నిప్పులు వెదజల్లుతూ నింగిలోకి దూసుకెళ్లింది. సుమారుగా 2,393 కిలోగ్రాముల బరువున్న 'నిసార్'ను భూమికి 745 కిలోమీటర్ల కక్ష్యలో ప్రవేశపెట్టినట్టు ఇస్రో తెలిపింది. శాటిలైట్ సేవలు ప్రారంభం కావడానికి మరికొద్ది రోజులు పడుతుందని ప్రకటించింది.

**ఉపయోగం ఏమిటి?**

భూ ఉపరితలంలో వచ్చే మార్పులు, అంటార్కిటికాలో మంచు పలకల కదలికలు, పర్యావరణ మార్పులు, సముద్ర ప్రాంతాల్ని అధ్యయనం చేయటం 'నిసార్' మిషన్ ప్రధాన లక్ష్యం. భూమి ఉపరితలాన్ని అత్యంత కచ్చితత్వంతో స్కాన్ చేస్తుంది. భూమిపై ఒక్క సెంటీమీటర్ మార్పులను కూడా గుర్తిస్తుంది. భూకంపాలు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలపై నిరంతరం ఓ కన్నేసి ఉంచవచ్చు. ప్రకృతి విపత్తులు, మానవ ప్రమేయంతో జరిగే వాటిని ఎదుర్కొనటంలో ప్రభుత్వాలకు 'నిసార్' డాటా కీలకం. భూ పరిశీలనపై ఇప్పటివరకు పంపిన శాటిలైట్లు ఒక ఎత్తు.. 'నిసార్' ఒక ఎత్తు.

**అమెరికా, భారత్ సంయుక్త మిషన్**

ఇస్రో, నాసా సంయుక్తంగా అభివృద్ధి చేసిన నిసార్ జీవితకాలం 5 ఏండ్లు. ఇందులోని వివిధ పరికరాలను నాసా, ఇస్రో సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. నాసా, ఇస్రో ఇప్పటివరకు ప్రయోగించిన రాడార్లలో అత్యంత శక్తివంతమైనది 'నిసార్'. ఎల్‌బ్యాండ్ రాడార్, హైస్పీడ్ డౌన్‌లింక్, జీపీఎస్ రిసీవర్ మొదలైనవి నాసా అందజేసింది.

# అంతరిక్ష పరిశోధన ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుంది

- సీఎం రేవంత్ రెడ్డి

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జులై 30:**

జీఎస్ఎల్‌వీఎఫ్16 ప్రయోగం విజయవంతం కావడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఇస్రో శాస్త్రవేత్తలకు రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ విజయం భారత అంతరిక్ష పరిశోధన ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నాసా సహకారంతో చేపట్టిన ఈ మిషన్ విజయం అంతరిక్ష పరిశోధన చరిత్రలో మహత్తరమైన ఘట్టమని ముఖ్యమంత్రి అన్నారు. ఇస్రో, నాసా సంయుక్తంగా చేపట్టిన ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ నాసాఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్ (నైసార్) ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన జీఎస్ఎల్‌వీఎఫ్16 ప్రయోగం చారిత్రాత్మక పురోగతికి నిదర్శనమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నైసార్ ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ అంతర్జాతీయ సహకారంలో ముందడుగు అని, ఇందులో భారత శాస్త్రవేత్తల పనితీరు గర్వకారణమని కొనియాడారు. జీఎస్ఎల్‌వీఎఫ్16 ప్రయోగం విజయవంతం కావడంపై బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో, నాసా శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు. జీఎస్ఎల్‌వీఎఫ్16 ఉపగ్రహం యొక్క శక్తివంతమైన రాడార్ సాంకేతికతతో నైసార్ ప్రతి 12 రోజులకు మొత్తం భూగోళాన్ని స్కాన్ చేస్తుందని అన్నారు. అధిక రిజల్యూషన్‌తో భూఉపరితలం మీద, మంచుతో కప్పబడిన ఉపరితలాలను, సముద్రాలను చిత్రీకరిస్తుందని వెల్లడించారు. భూమిపై మారుతున్న వాతావరణ పరిస్థితులు, సహజ విపత్తులను, అడవులను పర్యవేక్షించేందుకు ఈ ఉపగ్రహం సహాయపడుతుందని తెలిపారు. నైసార్ భూశాస్త్రానికి గేమ్ ఛేంజర్ అవుతుందని పేర్కొన్నారు.

# గొర్రెల స్కామ్ కేసు.. మాజీ మంత్రి తలసాని ఓఎస్‌డీని అదుపులోకి తీసుకున్న ఈడీ

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జులై 30:**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం సోదాలు నిర్వహించింది. పశుసంవర్ధకశాఖ మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌కు గతంలో ఓఎస్డీగా పనిచేసిన గుండమరాజు కల్యాణ్‌కుమార్.. రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య పూర్వ ఎండీ సబావత్ రాంచందర్‌నాయక్.. లొలొన కంపెనీ నిర్వాహకులు మొయిదుద్దీన్, ఇక్రముద్దీన్ తదితర నిందితుల ఇళ్లు, కార్యాలయాల్లో 8 చోట్ల ఈడీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నాయి. సోదాల అనంతరం కల్యాణ్‌కుమార్‌ను ఈడీ కార్యాలయానికి తరలించి విచారించారు. సొంత కారులో కార్యాలయానికి వెళ్లిన కల్యాణ్‌కుమార్ రాత్రి వరకు అక్కడే ఉన్నారు. గొర్రెల పంపిణీ పేరిట రూ.2.01 కోట్ల మేర నిధులను పక్కదారి పట్టించినట్లు తొలుత గచ్చిబౌలి పోలీసులకు గతేడాది వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం కేసును ఏసీబీ దర్యాప్తు చేసింది. రాంచందర్‌నాయక్, కల్యాణ్‌కుమార్ సహా మొత్తం 17 మందిని అరెస్ట్ చేసింది. ఈ జాబితాలో పలువురు పశుసంవర్ధకశాఖ అధికారులున్నారు. దళారులుగా వ్యవహరించిన మొయిదుద్దీన్, ఇక్రముద్దీన్ విదేశాలకు పారిపోయారు. ఈ కేసు ఆధారంగా ఈడీ గతేడాది ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఈసీఐఆర్) నమోదు చేసింది. గతేడాది జూన్‌లో సమాఖ్య ఎండీకి లేఖ రాసి సమాచారం సేకరించింది. ఆ తర్వాత ఈడీ కేసులో ఎలాంటి పురోగతి కనిపించలేదు. తాజాగా ఏడాది అనంతరం సోదాలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. 2017 నుంచి గొర్రెల పంపిణీని ప్రారంభించారు. భారాస ప్రభుత్వ హయాంలో రెండు విడతలుగా సుమారు 4.25 లక్షల యూనిట్లను పంపిణీ చేసినట్లు చూపించారు. ఇందుకోసం దాదాపు రూ.4 వేల కోట్లు మంజూరు చేశారు. అయితే కొన్ని యూనిట్లనే పంపిణీ చేసి... ఎక్కువ కొన్నట్లు చూపడం ద్వారా పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయి. అధికారులతోపాటు దళారులు వాటాలు పంచుకుని రూ.కోట్ల సొమ్ము స్వాహా చేశారు. ఇదే అంశాన్ని కాగ్ సైతం ప్రస్తావించింది. బైకులపై గొర్రెలను తరలించినట్లు లెక్కచూపి నిధులు కొట్టేసినట్లు తేల్చింది. అప్పట్లో ఏడు జిల్లాల్లో నిర్వహించిన తనిఖీల్లోనే సుమారు రూ.253 కోట్ల మేర నిధులను స్వాహా చేసినట్లు కాగ్ గుర్తించింది.

# సృష్టి టెస్ట్ ట్యూబ్ కేసులో అనాథగా మారిన శిశువు

- తమ వద్ద శిశువును ఉంచుకునేందుకు రాజస్థాన్ దంపతులు ఇష్టపడడం లేదు

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జులై 30:**

డబ్బు మాయలోపడి పవిత్రమైన వైద్య వృత్తికి కలంకం తెచ్చారు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ఆసుపత్రి వైద్యులు. సంతానం లేని దంపతులను నిండా ముంచి లక్షలు కాజేసి మానసిక క్షోభకు గురిచేశారు. పిల్లలు లేని లోటును తీర్చుకోవాలనే ఆరాటంలో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ను సంప్రదించడమే వారు చేసిన తప్పైపోయింది. ఎవరో వ్యక్తుల స్పెర్మ్, అండాలు సేకరించడం, వాటి ద్వారా పిండాలను సృష్టించడం, ఐవీఎఫ్ కోసం వస్తున్న దంపతులను సరగోసి వైపు మళ్లించినట్లు పోలీసులు గుర్తించారు. సరోగసి కోసం 30 నుంచి 50 లక్షల రూపాయలను వసూలు చేసింది నమ్రత. ఇలా ఒకటేమిటి ఆ వైద్యులు చేసిన మోసాలు అన్నీ ఇన్నీ కావు. నేడు వారు చేసిన తప్పిదాలకు ఓ శిశువు అనాథగా మారింది. రాజస్థాన్ దంపతుల ఇచ్చిన ఫిర్యాదుతో బయోలాజికల్ పేరెంట్స్ అరెస్టు అయ్యారు. తమ వద్ద శిశువును ఉంచుకునేందుకు రాజస్థాన్ దంపతులు ఇష్టపడడం లేదు. బిడ్డకు జన్మనిచ్చిన అస్సాం దంపతులు ఇప్పటికే అరెస్ట్ అయ్యి జైలు లో ఉన్నారు. దీంతో అధికారులు శిశువును అమీర్ పేట్ లోని శిశు విహార్ కు తరలించారు.

# కొత్తగా మరో డిస్కం..

- విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- మరో డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలన్న సిఎం

**సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్ ప్రతినిధి, జులై 30:**

రాష్ట్రంలో కొత్తగా మరో విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం) ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర విద్యుత్ విభాగం ప్రక్షాళనకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఇంధనశాఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా ఇందులో పాల్గొన్నారు. ప్రస్తుతం ఉన్న ఉత్తర, దక్షిణ డిస్కంలు వాణిజ్య కార్యకలాపాలు చేపడతాయని, కొత్త డిస్కం కేవలం ప్రభుత్వం సబ్సిడీపై అందించే విద్యుత్ పథకాలను నిర్వహించేలా పని విభజన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవసాయంతో పాటు ఇళ్లు, పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాలన్నీ కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా దీని పరిధి ఉండాలన్నారు. పాత డిస్కంల పనితీరు మెరుగుపడితే జాతీయస్థాయిలో రేటింగ్ పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడున్న రెండు డిస్కంల ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాటి పునర్వ్యవస్థీకరణతో పాటు రుణ భారం తగ్గించాలని చెప్పారు. గతంలో 10 శాతం వడ్డీకి తీసుకున్న రుణాలతో డిస్కంలు డీలాపడ్డాయని, తక్కువ వడ్డీకి కొత్త రుణాలు తీసుకుని పాతవాటిని తీర్చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర సచివాలయానికి సౌర విద్యుత్ అందించాలని, ఇందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. సచివాలయంలో వాహనాల పార్కింగ్ నిమిత్తం సోలార్ రూఫ్‌టాప్ షెడ్లు, వాటి చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఇందిర సౌర గిరి జలవికాసం పథకాన్ని రాష్ట్రంలోని అన్ని గిరిజన, ఆదివాసీ తండాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన అమలు చేయాలని సీఎం ఆదేశించారు. మూడేళ్లలో 2.10 లక్షల మంది గిరిజన రైతులకు పథకాన్ని వర్తింపజేయాలని, 6 లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు.

# లిక్కర్ షాపులపై ఉన్న శ్రద్ధ పాఠశాలలపై లేదు






- గ్రామాలలో అభివృద్ధికి నోచుకోని పాఠశాలలు
- గ్రామాల్లో వెలిసిన బెల్ట్ షాపుల ను తొలగించాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**సిద్దిపేట టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వంకు రాష్ట్రంలో లిక్కర్ షాపులపై ఉన్న శ్రద్ధ గ్రామాలలో పాఠశాలలపై లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లిలో రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డ్వాక్రా సమాఖ్య భవన ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే రెండు సంవత్సరాలు గడుస్తున్న గ్రామాలలో పాఠశాలలు అభివృద్ధికి నోచుకోవడం లేదని,బెల్ట్ షాపులపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ పాఠశాలలపై లేదని ఎమ్మెల్యే ఆరోపించారు. నియోజకవర్గ పరిధిలోని ఏ ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లిన పాఠశాలలో 30 మంది విద్యార్థులు ఉంటే 10మంది ఉపాధ్యాయులు ఉంటున్నారని,10 మంది విద్యార్థులు ఉన్న చోట 6,7 గురు ఉపాధ్యాయులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టి అభివృద్ధికి శ్రీకారం చుడితే కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ప్రభుత్వ పాఠశాలలను గురుకుల పాఠశాలలను పట్టించుకునే నాధుడు కరువయ్యరని ఎమ్మెల్యే ఆరోపించారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోసిడింగ్ లు ఇచ్చి శాంక్షన్ చేపిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదన్నారు.గత ప్రభుత్వంలో దుంపలపల్లి నుంచి నర్లంగి గడ్డ కు వేసిన రోడ్డు, దుబ్బాక నుంచి చింతమడకకు వేసిన రోడ్లు కుంటుపడ్డాయని సైకిళ్లపై పాఠశాలలకు వచ్చే పిల్లలకు నేడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కల్లు షాపుల,వైన్స్ షాపుల లైసెన్సు పై వచ్చే ఆదాయంపై పట్టించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి పై పట్టించుకోవడంలేదని.దుబ్బాక మండల పరిధిలోని నర్లంగి గడ్డ, దుంపలపల్లి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పురుగుల పాలిట బ్రహ్మాస్త్రం దీపపు ఎర

- ఇంచార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జూలై 30 :**

ముఖ్యంగా వరి ,మొక్కజొన్న ,ప్రత్తి పప్పు జాతి వంటి పంటలలో కాండంతోల్చు పురుగుల ఉధృతి వల్ల పంటల దిగుబడిలో 20 నుండి 30% దిగుబడి తగ్గే అవకాశం ఉంది వీటి నివారణ కోసం రైతులు ఎక్కువసార్లు పురుగు మందుల పిచికారి చేయించాల్సి ఉంటుంది మోతాదుకు మించి పురుగు మందులు వాడడం వల్ల పురుగులకు రోగనిరోధక శక్తి పెరిగి శక్తివంతమైన పురుగుమందులు వాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అదేవిధంగా రైతులకు పెట్టుబడి ఖర్చులు మరియు పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో కాండం తొలుచు పురుగుల తర్వాత దశ అయిన తల్లి పురుగులను సమర్థవంతంగా అరికట్టడానికి మనకు మార్కెట్లో ఎలాంటి పురుగులు మందులు గాని సస్యరక్షణ చర్యలు లేవు వీటి నివారణకు కేవలం దీపపు కాంతి ఎరాలను సాయంత్రం వేళ్లలో పొలంలో అమర్చడం ద్వారా తల్లి పురుగులను ఆకర్షించి చంపివేయడం మాత్రమే ఏకైక మార్గం ఒక్కొక్క తల్లి పురుగు పంటదశలో సుమారుగా 300 నుండి 400 గుడ్లను పెట్టే అవకాశం ఉంది ఈ గుడ్ల నుండి మొదటి దశ కాండం తొలుచు పురుగులు వచ్చి ఆకులను తిని వేయడం వల్ల మొక్కల పెరు



గుదల తీవ్ర దుష్ప్రభావం తోపాటుగా కొన్ని సందర్భాల్లో పంట మొత్తం పాడయ్యే అవకాశం ఉంది ఈ తల్లి పురుగులు పంటలపై ప్రత్యక్షంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా పరోక్షంగా ఎక్కువ సంఖ్యలో గుడ్లను పెట్టి వాటి ద్వారా పంటలకు ఆర్థికంగా నష్టం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపద్యంలో వాటిని అరికట్టడానికి ఏకైక మార్గం దీపపు కాంతి ఎర, మార్కెట్లో దొరికేటువంటి లైట్ ట్రాప్ ధర సుమారుగా మూడు నుంచి నాలుగు వేల రూపాయల్లో లభ్యమవుతుంది చిన్న సన్నకారు రైతుల సౌలభ్యం కోసం అతి తక్కువ ఖర్చుతో తయారు చేయబడినటువంటి దీపపు కాంతి ఎర వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది ఈరోజు రామయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో లక్ష్మి అనే మహిళ రైతు క్షేత్రాన్ని పర్యటించి వరి మరియు మునగ పంటలను పరిశీలించి కాండం తొలిచే పురుగుల తల్లి పురుగుల నియంత్రణ కోసం అతి తక్కువ ఖర్చుతో తయారుచేయబడి పొలంలో ఏర్పాటు చేసిన దీపపు ఏరను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజనారాయణ మాట్లాడుతూ ఈ లైట్ ట్రాప్ వాడకం ద్వారా అధిక సంఖ్యలో తల్లిపురుగులను విద్యుత్ కాంతికి ఆకర్షించడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో అతి సులభంగా అతి సమర్థవంతంగా వివిధ పంటలలో సోకేటువంటి కాండం తొలుచు పురుగుల తల్లి పురుగులను ఆకర్షించి చంపివేయవచ్చు అని తద్వారా తరువాత దశలో వీటి నియంత్రణ అతి సమర్థవంతంగా చేపట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో వీటి తయారీకి కేవలం 300 నుండి 400 రూపాయల ఖర్చు మాత్రమే అవుతుందని ఇది పంట ప్రాథమిక దశ నుండి పంట కోత అయ్యేవరకు ఏర్పాటు చేసుకున్నట్లు అయితే చీడపీడలను అతి సమర్థవంతంగా అరికట్టే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయం ఇస్తానని అధికారి సందీప్ తో పాటుగా మహిళా రైతు పాల్గొన్నారు




# విద్యార్థుల భవిష్యత్తును కాపాడండి

- ఎం సురేష్ పీ.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు

**సిద్దిపేట టైమ్స్ సంగారెడ్డి జూలై 30:**

పఠాన్ చెరువు పట్టణంలో గుర్తింపు లేకుండా జూనియర్ డిగ్రీ కళాశాలను ఒకే బిల్డింగ్లో నడిపిస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ అడ్మిషన్లు వేలకు వేలుగా ఫీజులు వసూలు చేస్తున్న మంజీరా జూనియర్, డిగ్రీ కాలేజీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీ.డి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డిఐఈఓ గోవిందరావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని విద్యార్థి సంఘము జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ తెలిపారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ పటాన్చెరు పట్టణంలో గుర్తింపు లేకుండా ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా మిక్స్డ్ ఆకుపేషన్ పర్మిషన్. ఫైర్ సేఫ్టీ పాటించకుండా లేకుండా మంజుల డిగ్రీ , జూనియర్ కళాశాలలో రెండు ఒకే దగ్గర పక్కపక్కనే క్లాస్ రూమ్ లో రన్ చేస్తున్నారు ఇవేమీ అని అడుగుతే మాకు పర్మిషన్ ఉంది అని చెప్తున్నారు వారికి ఎలాంటి గుర్తింపు లేకుండా మాకు ప్రభుత్వం నుండి మా కళాశాలకు గుర్తింపు ఉంది అని విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారు ప్రభుత్వ నుండి ఇప్పటివరకు మంజీరా జూనియర్ కళాశాలకు ఎలాంటి అనుమతులు రాలేదు కానీ విచ్చలవిడిగా అడ్మిషన్ తీసుకున్నారు వారికి ప్రభుత్వం నుండి అనుమతి రాకపోతే పరీక్షలు రాసే అవకాశం రాదు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుని ప్రమాదం ఉంది కనుక విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఇలా గుర్తింపు లేకుండా రన్ చేస్తున్న యజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేని యెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సన్నిద్ధమవుతామని హెచ్చరించారు కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్. అనిల్. సిద్దు. దుర్గ ప్రసాద్ దినేష్. తదితరులు పాల్గొన్నారు.

# 31న గురుకుల జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట అర్బన్ జూలై 30:**

సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో 31 గురువారం నాడు మిగిలిన సీట్లలో అడ్మిషన్ పొందేందుకు స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఇంటర్ ఎంపీసీ బైపీసీ గ్రూపులలో మాత్రమే ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు కళాశాల ఆవరణలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ సూచించారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి జులై 30 :**

మెదక్ జిల్లా ను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, పోలీస్, వైద్య, అగ్రికల్చర్, విద్య, సంక్షేమ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాను మాదకద్రవ్యాలు రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని చెప్పారు. జిల్లాలో గంజాయి సాగు చేస్తున్నట్లు పట్టుబడి కేసులు నమోదు అయితే అటువంటి వారిపై ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా రద్దు అవుతాయన్నారు.. మనోరాబాద్ తూప్రాన్ ఏరియాలో పరిశ్రమల ఉంటాయని వలసవాదులు , యువత కంపెనీలలో పనిచేస్తూ డ్రగ్స్ సేవించడం కలిగి ఉండడం ఉంటాయన్నారు చెక్ పోస్టు ఏర్పాటు చేసి రవాణాను అడ్డుకొని డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించాలన్నారు.ఖరీఫ్ పంట సాగు చేయలేని సాగుకు యోగ్యంలేని ప్రదేశాల్లో ఎక్కువగా గంజాయి పండించే అవకాశం ఉందని అటువంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ నిర్వహించి నివేదికల సమర్పించాలన్నారు మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలన్నారు. వాటిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో గతంలో గంజాయి పండించే సరఫరా చేసిన వాటిపై నిగా పెంచాలన్నారు సీజ్ చేసిన డ్రగ్స్ ప్రాధాన్యత క్రమంలో డిస్పోస్ చేయాలన్నారు చికెన్ సెంటర్స్, పాఠశాలలు, హాస్టల్ బిల్డింగ్స్ లలో సెలవు దినాల్లో యువత డ్రగ్స్ వాడే అవకాశం ఉన్నందున వాటిపై నిఘా పెంచాలన్నారు. తండాలు రిమోట్ ఏరియాలలో జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి డ్రగ్స్ నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలన్నారు జిల్లాలో అన్ని మద్యం షాపులలో 18 సంవత్సరాలు నిండని వారికి మద్యం అమ్మ రాదని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు . గ్రామస్థాయి అభివృద్ధి కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ నిషేధిత డ్రగ్స్ ను అమ్మకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో ఉన్న వైన్ షాపులు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని ప్లాస్టిక్ వాడినా కలిగి ఉన్న కేసులు నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా పోలీస్ యంత్రాంగం నిరంతర తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరుగుతుంది జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



# గెస్ట్ టీచర్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

- ఆసక్తి గల టీచర్లు వచ్చే నెల రెండు లోపు దరఖాస్తు చేసుకోవాలి
- కేజీవిపి స్పెషల్ ఆఫీసర్ స్వాతి

**సిద్దిపేట టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి:**



కేజీవిపి పాఠశాలలో హిందీ బోధనకు గెస్ట్ టీచర్ అవసరం ఉన్నందున ఆసక్తిగల టీచర్లు వచ్చేనెల రెండో తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కేజీవీబీ స్పెషల్ ఆఫీసర్ స్వాతి తెలిపారు. బుధవారం రోజున మీడియాతో మాట్లాడుతూ.... గిఫ్ట్ టీచర్ హిందీ బోధనకు హెచ్పిటి అర్హత కలిగిన , ఆసక్తిగల మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారు. వారికి కనీస వేతనం నెలకు 18 వేల రూపాయలు అందిస్తామన్నారు. అంతేకాకుండా రెగ్యులర్ హిందీ టీచర్ రాగానే వారు వై దొలగాల్సి వస్తుందని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో మెరిట్ , డెమో ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల ఎవరైనా ఉంటే 02 /08 /25 తేదీలోపు కేజీవీపీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.



# కృంగిన కల్వర్టులు ఇబ్బందులు గురవుతున్న ప్రయాణికులు

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జూలై 30 :**

నిజాంపేటమండల కేంద్రం నుండి జెడ్ చెరువు తండా, బచ్చు రాజు పల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి లో కల్వర్టులు కృంగి పోవడంతో వాహనదారులకు ఇబ్బందులకు గురవుతున్నారు. డాంబర్ రోడ్డు వేసి సంవత్సరాలు గడుస్తున్న రోడ్డు పరిస్థితిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి సంబంధిత అధికారులు స్పందించి కుంగి ఉన్న కల్వర్టుల వద్ద పనులను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# అదనపు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించిన గ్రామస్తులు



**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జూలై 30 :**

నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు టీచర్లను డిప్యూటేషన్ పై వేరే పాఠశాలకు పంపించవద్దని గ్రామస్తులు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ కు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 55 మంది విద్యార్థులు ఉండగా నలుగురు టీచర్లతో విద్య బోధన అందిస్తున్నామని ఇద్దరు టీచర్లను పంపిస్తే తమ పిల్లల భవిష్యత్తు ఇబ్బందిగా మారుతుందని డిప్యూటేషన్ వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వడ్ల ప్రవీణ్ కుమార్, సౌడ స్వామి, కోమిడిరాజు,జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# వధువు వివాహనికి పుస్తె మట్టెల అందజేత



**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జూలై 30 :**

నిజాంపేట మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన రమావత్ వీణలోక్య,ల కుమార్తె మాధురి వివాహానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్,హాజరై పూస్తే మట్టేలను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,మండల యూత్ అధ్యక్షుడు రామ్ చందర్ నాయక్,నాయకుడు శ్రీనివాస్,జీవన్,నరేందర్, విట్టల్,సురేందర్,పర్ష,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ ఉపాధ్యాయులకు ఆహ్వానం

**సిద్దిపేట టైమ్స్ సిద్దిపేట అర్బన్, జూలై 30:**

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపం లోని కస్తూర్బా గాంధీ విద్యాలయం మరియు జూనియర్ కళాశాలలో కామర్స్ బోధించుటకు గెస్ట్ ఉపాధ్యాయులకు ఆహ్వానం పలుకుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ అర్షియా బుధవారం ప్రెస్ నోట్ లో తెలిపారు. పీజీ మరియు బిఎడ్ పూర్తయిన వారు సంబంధిత పత్రాలతో ఆగస్టు ఒకటి నుండి నాలుగవ తేదీ వరకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

# రేషన్ కార్డులతో ప్రజలకు ఆహార భద్రత

- మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించడంలో రాజీ పడొద్దు
- పశు వైద్య సేవలు విస్తృత పరచాలి
- హవేలీ ఘన్పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్
- హవేలీఘన్పూర్ మండలం కుచన్ పల్లి గ్రామంలోని నూతన రేషన్ కార్డులు పంపిణీ మరియు ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజనం పరిశీలన పశు వైద్యశాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి జులై 30 :**
సన్న బియ్యం, నూతన రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత కలుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం హవేలీ ఘన్పూర్ మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి ముందుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ సింధు రేణుక, ప్రజా ప్రతినిధులు తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు వారి ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించుకోవడం జరిగిందని అప్పటినుండి ప్రతి మండలంలో రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుంది అన్నారు. హవేలీ ఘన్పూర్ మండలంలో అర్హత కలిగిన వారికి 650 రేషన్ కార్డులు అందించడం జరిగిందని, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు 1917 మందికి చేయడం జరిగిందన్నారు. కుచాన్ పల్లి గ్రామంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,33 మందికి ఇవ్వడం జరిగిందని, కొత్తగా కుటుంబ సభ్యుల పేరు నమోదు కొరకు 114 చేయడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులలో భాగంగా అర్హులైన ప్రతి వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తదనుగుణంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రేషన్ కార్డు అనేది ఒక చిరకాల కోరిక అని అన్నారు.రేషన్ కార్డులో కొత్తగా కుటుంబసభ్యుల పేరు నమోదు చేసుకోవాలన్న ప్రక్రియ గతంలో లేదని ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త వారిని రేషన్ కార్డులు నమోదు చేయడానికి నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేద వారు కడుపు నిండా సన్న బియ్యం తిన్నాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గొప్ప కార్యక్రమం చేపట్టిందన్నారు. అనంతరం కలెక్టర్ కుచాన్పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థుల మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించే విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలో వసతులు ,పిల్లల సామర్థ్యాలు, నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పశు వైద్యశాలను ఆయన తనిఖీ చేశారు పశువైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని కాలానుగుణంగా పశువులకు వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండి వ్యాక్సినేషన్ అందించాలన్నారు.



# బీజేపీ హుస్నాబాద్ పట్టణ నూతన కమిటీ నియామకం..!

-నూతన నాయకత్వ బృందానికి అభినందనలు తెలిపిన బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్ బాబు



**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**
భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ పట్టణ కమిటీకి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రమణచందర్ రావు, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, జిల్లా ఇంచార్జి అయ్యన్నగారి భూమయ్య ఆదేశాల మేరకు హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఈ నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ వివరాలు: ఉపాధ్యక్షులు: వెల్పుల నాగార్జున్, బొడిగే వెంకటేష్, కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శులు: గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ కార్యదర్శులు: వడ్డేపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్. కోశాధికారి: బుర్ర రాజు, కార్యవర్గ సభ్యులు: నంగునూరి బాలయ్య, ఒగ్గోజు రాంనారాయణ, ఎగ్గోజు విజయ్ కుమార్, మొగిలి రమేష్, దాసారి బాలకృష్ణ, గార్లపాటి ప్రమోద్, పింగిలి రాంరెడ్డి, కోట రవీందర్, ఎర్రవెల్లి సాగర్, చీకట్ల మహేష్, మంద సది, బీసా శ్రీకాంత్, బోయిని లక్ష్మణ్, ఓం ప్రకాష్ చారీ, కోండపర్తి ప్రసాద్, గోనేల మహేష్, సావుల అక్షయ్, పాలడుగుల రమేష్, ఆకుల శ్రీనివాస్, పెంబర్తి చిరంజీవి, ఖాతా మహేష్, పెందోట సంతోష్, బొజ్జ శ్రీకాంత్, వెల్దండి చందన, ముద్రకోళ సరిత, బింగి సతీష్, దాసరి లక్ష్మీ నారాయణ, కర్నాల వెంకన్న, చిలుపూరి రాజేష్, బొద్దుల శంకర్, బత్తుల ప్రశాంత్, కోంగ శ్రీధర్ ఈ కమిటీలో మొత్తం 9 మంది పదవులు దక్కించుకోగా, 31 మంది కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ, "భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ఈ కమిటీకి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండాను మునిసిపల్ కార్యాలయంపై ఎగరవేసేలా పని చేయాలి," అని పిలుపునిచ్చారు. నూతన కమిటీ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ ప్రకటనతో హుస్నాబాద్ బీజేపీలో కొత్త ఉత్సాహం నెలకొంది. పార్టీ బలోపేతానికి ఈ కమిటీ కీలక పాత్ర పోషించనుందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఆగస్టు 5న జరిగే బీఎస్పీ ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి

- బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేట్ అడ్వకేట్ నిసాని రామచంద్రం



**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జులై 30:**
ఆగస్టు 5న బీఎస్పీ ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశం జరుగుతుందని బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నిసాని రామచంద్రం తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఎస్పి సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ నిసాని రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆగస్టు 5వ తారీకున ఉమ్మడి మెదక్ జిల్లా బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అతార్ సింగ్ రావు , రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ హాజరవుతారని ఈ సమావేశానికి భారీ ఎత్తున కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. పూలే అంబేద్కర్ గార్ల సిద్ధాంతాన్ని ముందుకు తీసుకుపోతూ తెలంగాణలో గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం కోసం ఈ సమావేశం ను ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అతర్ సింగ్ రావు సిద్దిపేట జిల్లా కు మొదటిసారిగా విచ్చేస్తున్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనగందుల వెంకన్న, సిద్దిపేట జిల్లా ఇన్చార్జి గజ్జల తిరుపతి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కటికల ఓం ప్రకాష్ మెదక్ జిల్లా అధ్యక్షుడు స్వామి దాస్ ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్ సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ నర్సాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు జనార్ధన్ గౌడ్ ఇన్చార్జి పంగబాబు హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు వేల్పుల రాజు ఇంచార్జ్ బాబు గజ్వేల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్లం సిద్దిపేట అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొండపలకల సంపత్ సిద్దిపేట అసెంబ్లీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

# ఉద్యోగులలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

-ప్రధానోపాధ్యాయులు అంజి రెడ్డి సేవలు అమోఘం.
- జిల్లా సెక్టోరియల్ అధికారి రామస్వామి.
-ప్రతి ఉద్యోగుకి పదవి విరమణ తప్పనిసరి.
- మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి.



**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్ :**
సమాజ మార్గదర్శనికులు ఉపాధ్యాయులేనని రాబోయే తరాలకు బంగారు భవిష్యత్ ను అందించాలన్న ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం అవుతుందని జిల్లా సెక్టోరియల్ అధికారి రామస్వామి మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుజ్జుల అంజిరెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎనలేనిదని ప్రభుత్వ ఉద్యోగులలో అందరికంటే ఉపాధ్యాయ వృత్తికే ప్రత్యేక గౌరవం ఉంటుందన్నారు. సమాజాన్ని నిర్మించాలంటే ఉపాధ్యాయుల చేతనే అవుతుందన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో కత్తిపోటు తప్పిన కలంపోటు తప్పదన్నారు. గ్రామస్థాయి వార్డు సభ్యుల నుంచి ప్రధాన మంత్రి, రాష్ట్రపతి వరకు క్లర్క్, అటెండర్ స్థాయి నుంచి అత్యున్నత పదవులు ఐఏఎస్, ఐపీ పదవుల వరకు ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల చేత విద్యనభ్యసించినవారేన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ వినయం జీవితంలో ఉన్నతంగా బతికేస్థాయి విలువలు అన్నీ కూడా ఉపాధ్యాయులే నేర్పిస్తారు. అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో గుజ్జుల అంజిరెడ్డి ఎంతో అన్యోన్యతగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో స్నేహశీలిగా ఉంటూ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారు. తన పదవి కాలంలో ఎంతో మంది విద్యార్థులకు విద్యా బోధన చేసి ఎంతో మంది విద్యార్థులు ప్రయోజకులు చేశారు.ఉద్యోగులకు బదిలీలు, పదవి విరమణలు తప్పనిసరిగా ఉంటాయని వారి శేషా జీవితాన్ని సమాజ నిర్మాణం కోసం సమయానికి వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందించిన సేవలను ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ రంగనాథ్, ఎంఈవోలు గజ్జల కనకరాజు, వెంకట రాములు, ఉదయ్ భాస్కర్, మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి, నిర్మల, నాగరాజు, సుధాకర్ రెడ్డి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగభూషణం, హరిహర ప్రసాద్,సిఆర్పిలు యాదగిరి, స్వామి, ఎల్లా గౌడ్ మాజీ సర్పంచులు ప్రవీణ్, లచ్చయ్య, బిజెపి మండలాధ్యక్షులు మంకిడి స్వామి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నాగారం ఉమ్మాపూర్ గ్రామానికి బి టి రోడ్ వేయాలి

- బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి

**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**
హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గ్రామానికి రోడ్ సరిగా లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు వర్షం వస్తే బూరుద ఎండ కొడితే గుంతలతో ఉమ్మా పూర్ గ్రామా ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్ళాలి వస్తే దాదాపు ఒక కిలోమీటర్ దూరం వరకు గుంతలతో అవస్థలుపడుతున్నారు. ఈ రోడ్ లో వెంటనే బిటి రోడ్ వేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నాయకులు మేకల వికాస్ యాదవ్, గుళ్ళ సంజీవ్, మల్లేష్, రాకేష్, సుధాకర్, రాజు, కుమార్ అభిషేక పాలుగోన్నారు .



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట జులై 29 :**
నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామానికి చెందిన కంపె రాజు (35) గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీలం కనకరాజు మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బి కనకరాజు, స్వామి,శ్రీకాంత్, పర్షరాములు,మల్లయ్య, యాదగిరి, పర్షయ్య, కనక రాజ్ పాల్గొన్నారు.



# చోరీకి గురైన మొబైల్ ఫోన్ల రికవరీ.. బాధితులకు అప్పగింత

-13 మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన హుస్నాబాద్ పోలీసులు
- ఏసిపి సదానందం ఆధ్వర్యంలో బాధితులకు అప్పగింత

**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**
హుస్నాబాద్ డివిజన్ పరిధిలో ఇటీవలి రోజుల్లో పోయిన, దొంగలించబడిన మొబైల్ ఫోన్లను పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో రికవరీ చేసి హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో బుధవారం రోజు నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 13 మొబైల్ ఫోన్లు, విలువ సుమారు రూ. 2,20,000 రూపాయల మేర, బాధితులకు తిరిగి ఏసిపి ఆధ్వర్యంలో అప్పగించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, CEIR (Central Equipment Identity Register) టెక్నాలజీ ద్వారా ఫోన్లను గుర్తించి రికవరీ చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూ, "సెల్ ఫోన్ పోయినప్పుడు లేదా దొంగలించబడినప్పుడు, CEIR వెబ్‌సైట్‌లో ఫోన్ వివరాలు నమోదు చేయడం ద్వారా దాన్ని తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి," అని పేర్కొన్నారు. అలాగే, ఫోన్ పోయిన వారందరూ వెంటనే తమ ప్రాంత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, తద్వారా దర్యాప్తు వేగంగా సాగుతుందని సూచించారు. సెల్‌ఫోన్ మన జీవితంలో ఒక భాగమైపోయిందని, దాని కోల్పోవడం వల్ల కలిగే బాధను అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వం CEIR వంటి ఆధునిక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఫోన్లు తిరిగి అందుకున్న బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ, "పోయిన ఫోన్లు మళ్లీ దొరకవని అనుకున్నాం, కానీ పోలీస్ శాఖ ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి వాటిని రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉంది," అని పేర్కొన్నారు. వారు హుస్నాబాద్ డివిజన్ పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# డిసెంబర్ వరకు లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం



- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం
- మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి జి.వివేక్ వెంకటస్వామి

సిద్దిపేట టైమ్స్, నంగునూరు, జులై 29 :

రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం డిసెంబర్ వరకు సుమారు 1 లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మెదక్ జిల్లా ఇంచార్జి జిల్లా ఇంచార్జి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మిగతా 1 లక్షా ఉద్యోగాలను రానున్న 3 సంవత్సరాలలో భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.మంగళవారం నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో గల శ్రేష్ఠ ఫంక్షన్ హాల్ లో నంగునూరు మండలానికి చెందిన 1373 మంది లబ్ధిదారులకు జిల్లా ఇంచార్జి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని,పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.పేద ప్రజలు కోవిడ్ టైమ్ లో సొంత పైసలు, పుస్తెలు తాకట్టు పెట్టి వైద్యం చేయించుకున్నారని చెప్పారు. వైఎస్ఆర్ ప్రభుత్వం 2 లక్షల రూపాయల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య సేవలకు అందించిందని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 10 లక్షల రూపాయల వరకు పెంచి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. వీటితో పాటు అత్యవసర వైద్య సేవలకు 5 లక్షల రూపాయల వరకు ఎల్వోసీ ఇస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వారికి సంవత్సరం కాలంగా 900 కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇచ్చామన్నారు.పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలని 10,000 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు.జిల్లాలోని ఏ స్కూల్లో నైనా ఇబ్బందులుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురండి సరి చేస్తామన్నారు.సిద్దిపేట ప్రాంతంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం.గత పది ఏండ్లుగా డబుల్ బెడ్ రూం ఎవరికీ ఇవ్వలేదని, కానీ ఈ ప్రభుత్వం అర్హత ఉన్న అందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తుందని తెలిపారు. 3500 ఇండ్లను సిద్దిపేట నియోజకవర్గానికి ఇచ్చామని, జిల్లాలో మొత్తం 10 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని చెప్పారు.200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, ఫ్రీ బస్ రవాణా, మహిళా సంఘాలకు బస్, ఇందిరమ్మ క్యాంటిన్లను ఆర్థికంగా ఎదిగేందుకు అందిస్తున్నామని తెలిపారు. 26 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలను జిల్లాకు అందించామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 9 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ లో పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని, సన్న రకాలకు 500 బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సాహి స్తుందని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల ఎదురు చూపుల అనంతరం ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని చెప్పారు.కొత్త రేషన్ కార్డులు, పాత రేషన్ కార్డులలో కొత్తగా లబ్ధిదారులను చేర్చడంతో 1 లక్షా 56 వేల మంది కొత్తగా జిల్లాలో లబ్ధి జరుగుతుందని చెప్పారు.నంగునూరు మండలంలో 7172 మంది లబ్ధిదారులు 6 కేజీలా సన్నబియ్యం కొత్తగా పొందనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డీఎం సివిల్ సప్లై ఫహీం,డీపీఓ దేవికి దేవి, తహసీల్దార్ జి .సరిత, సోసైటీ చైర్మన్ లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజల హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, దేవులపల్లి యాదగిరి, తప్పెట శంకర్, బంగారు నరసింహులు, పంగ రాజశేఖర్ రెడ్డి, చిలుకల రాజిరెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.






## పదేండ్లు తట్టెడు మట్టి పోయనివారు నేడు మాట్లాడటం విడ్డూరంగా ఉంది

- అధ్యక్షుడు పడల రాములు

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్:

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు అన్నారు.స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అనుసంధానం ప్రాంతీయ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద నియోజకవర్గానికి వంద కిలోమీటర్ల రోడ్లను మంజూరు చేసిందన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి నిధులు తానే మంజూరు చేయించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. గడిచిన పదేండ్లలో గ్రామస్థాయి ఎంపీటీసీ, జెడ్పిటిసి మొదలుకొని మండల స్థాయి ఎంపీపీ, ఎమ్మెల్యే, ఎంపీ ముఖ్యమంత్రి స్థాయి వరకు మీ పార్టీ అధికారంలో ఉండి కూడా రోడ్ల మీద తట్టెడు మట్టి పోయండం చేతకాని బిఆర్ఎస్ నాయకులు నేడు మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి తనయుడైన చెరుకు శ్రీనివాస్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.అబద్ధపు ప్రచారాల్లో బిఆర్ఎస్ నాయకులు గోబెల్స్ ను మించిపోయారని నియోజకవర్గ ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ఆయనతో పాటు మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస రావు ,ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్ కుమార్,మాజీ సర్పంచులు భద్రయ్య,ఎర్రయ్య,శ్రీనివాస్ గౌడ్, బండి కృష్ణ, గొల్ల ఎల్లయ్య,పడాల సత్యపాల తేదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్ :

నిరుపేద కుటుంబానికి చెందిన వృద్ధురాలు మంగలి లక్ష్మమ్మ మృతి చెందడంతో అంత్యక్రియలు చేయడానికి కూడా ఇబ్బందులు పడుతుంటే, స్నేహితుడు తల్లి మృతి చెందిందని 19992000 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు జ్ఞాన సేవ ఫౌండేషన్ సభ్యులు లక్ష్మమ్మ అంతక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారంరాయపోల్మండలంఅనాజిపూర్గ్రామంలోమంగలిలక్ష్మమ్మఅంత్యక్రియలకుఆర్థికసాయం అందజేశారు. అనాజిపూర్ గ్రామంలో మంగలి బిక్షపతి తల్లి లక్ష్మమ్మ మృతి చెందడం వల్ల వారి కుటుంబ పరిస్థితి దీనంగా ఉండటంవల్ల అంత్యక్రియలకు బిక్షపతి స్నేహితులు 10 వేలు, జ్ఞానసేవ ఫౌండేషన్ సభ్యులు 5 వేలు సహాయం అందజేశారు. ఇలా దాతల సహకారంతో లక్ష్మమ్మ అంతక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మారుతి, స్వామి, నారాయణ, అనిల్ గౌడ్, అరవింద్ రెడ్డి, అరవింద్ గౌడ్, సతీష్, ప్రభాకర్, హరికృష్ణ గౌడ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి హరీశ్ రావు ఆర్థిక సాయం

సిద్దిపేట టైమ్స్, నంగునూరు, జులై 30 :

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల పేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆకుబత్తిని శ్రీనివాస్ ముడు రోజుల క్రితం మరణించారు. ఆయన అంత్యక్రియలను పద్మశాలి సంఘం సభ్యులు ముందుండి అంత్యక్రియలు నిర్వహించారు. ఇట్టి విషయం రాజగోపాల పేట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కమాల్ షరీఫ్, రంగు రాజు గౌడ్ ద్వారా ఆకుబత్తిని శ్రీనివాస్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మాజీ మంత్రి హరీశ్ రావు రూ.10వేల తక్షణ సహాయం అందించారు. ఈ మేరకు డబ్బులను బుధవారం కమల్ షరీఫ్, రంగు రాజు గౌడ్ తో పంపించారు. ఈ డబ్బులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుబత్తిని జనార్ధన్, ఆకుబత్తిని వెంకటేశం, చేర్యాల రాంబాబు, విజయ్, రవి, ధార్న గణేష్ సమక్షంలో ఈరోజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఆదుకున్న హరీశ్ రావుకు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# చలో హుస్నాబాద్ – ఆగస్టు 3 మహాసభను విజయవంతం చేయండి



-ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ
- ఎం ఎస్ పి జాతీయ నేత సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంద కుమార్ మాదిగ

సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:

వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, చేనేత, బీడీకారులు, ఇతర చేయూత పెన్షన్ పొందుతున్న ప్రజల హక్కుల కోసం హుస్నాబాద్ లో భారీ సన్నాహక సమావేశం జరగనుంది. ఈ సదస్సు ఆగస్టు 3న మధ్యాహ్నం 2 గంటలకు, హుస్నాబాద్ నాగారం రోడ్డులోని లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతారు. ఈ సమావేశాన్ని పురస్కరించుకొని మంద కుమార్ మాదిగ, ఎం.ఎస్.పి జాతీయ నేత మరియు సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మాట్లాడుతూ - "తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో వికలాంగులకు పెన్షన్ రూ.4000 నుండి రూ.6000కి పెంచుతామని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత గీత బీడీకారులకు చేయూత పెన్షన్ రూ.2000 నుండి రూ.4000 కి పెంచుతామని వాగ్దానం చేశారు. అయితే ఇప్పటివరకు 19 నెలలు గడిచినా ఒక్క రూపాయి కూడా పెంచలేదు. ఇది ప్రజల్ని మోసం చేయడమే," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక తక్షణమే పెన్షన్లు అమలు చేసినట్లు గుర్తు చేస్తూ - "తెలంగాణలో కూడా అదే తీరుతో పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే ఆగస్టు 13న ఎల్బీ స్టేడియంలో 'వికలాంగుల మహాగర్జన - చేయూత పెన్షన్ దారుల మహాసభ' నిర్వహిస్తాం. అనంతరం తలెత్తే పరిణామాలకు పూర్తి బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి మీదే ఉంటుంది," అన్నారు. ఈ సమావేశంలో Vhps జిల్లా నాయకుడు కయిత నవీన్ రెడ్డి, Vhps జిల్లా అధ్యక్షులు పెండెం సమ్మయ్య, Msp జిల్లా అధ్యక్షుడు పెరిక పరశురామ్ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సామ్రాట్ ప్రకాష్ మాదిగ, ముక్కెర సంపత్ మాదిగ - స్టేట్ కల్చరల్ కోఆర్డినేటర్ లింగాల సాయన్న - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,MRPS జిల్లా నాయకుడు మాట్ల వెంకటస్వామి, MRPS హుస్నాబాద్ మండల అధ్యక్షుడు కొలుగూరి అశోక్ మాదిగ, MSP అక్కన్నపేట మండల అధ్యక్షుడు జెన్నె రవి మాదిగ మరియు సీనియర్ నాయకులు బోయిని రాజశేఖర్ మాదిగ, పొన్నాల వినోద్ కుమార్ మాదిగ, వేల్పుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన లేకుండా మంత్రి మాట్లాడడం తగదు



సిద్దిపేట టైమ్స్, నంగునూరు, జులై 30:

గత బీఆర్ఎస్ పాలనలో 6,47,479 రేషన్ కార్డులను మంజూరు చేసిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు అందించిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, సంగు పురేందర్, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మిడి మిడి జ్ఞానంతో మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడిన మాటలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి కిలోల బియ్యం చొప్పున గరిష్ఠంగా ఒక కార్డుపై 20 కిలోల బియ్యం మాత్రమే ఇస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కోక్కరికి ఆరు కిలోలకు పెంచడమే కాక గరిష్ఠ సీలింగ్ సైతం ఎత్తివేసిందని గుర్తు చేశారు. మల్లన్న సాగర్ వృధా అని ఇంఛార్జి మంత్రి మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. రెండు నెలల కిందట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు మల్లన్నసాగర్ ద్వారా తాగునీరు తీసుకెళ్తామని చెప్పారని, మల్లన్న సాగర్ వృధా అయినపుడు హైదరాబాదుకు తాగు నీరు ఎలా తీసుకువెళ్తారని ప్రశ్నించారు. గంధమల్ల రిజర్వాయర్ నీళ్లు తీసుకెళ్తామని చెప్పారని, గంధ మల్ల రిజర్వాయర్ కు కూడా మల్లన్నసాగర్ నుంచే తీసుకు వెళ్లాలనే విషయాన్ని మర్చిపోవడం దారుణం అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పై కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి అబద్ధాలు మాట్లాడితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. చెప్పినట్టుగానే ఇందిరమ్మ రాజ్యం తెచ్చారని, గతంలో రైతులు అనుభవించిన పాత రోజులు మళ్లీ తెచ్చారన్నారు. కేసీఆర్ తెచ్చిన రైతు బంధు పథకం దేశంలోని 24 రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. స్వయంగా ప్రధానమంత్రి మోడీ రైతుబంధును ఆదర్శంగా తీసుకొని కిసాన్ సమ్మాన్ నిధి తెచ్చారన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు, రంగు రాజుగౌడ్, బెదురు తిరుపతి, వేణు చారి, అజీజ్, అనగోని పరశురాములు, చింతల రాం రెడ్డి, రచ్చ సిద్ధూ, అల్లిబిల్లి నరసింగ రావు,చింతల కిష్టయ్య, గుడికందుల ఆనందం, తదితరులు పాల్గొన్నారు.



# అకస్మాత్తుగా అంబులెన్స్ తనిఖీ

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్ :

108 అంబులెన్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారులు.. సిబ్బంది పనితీరుపై ప్రశంసలు.. సలహాలు, సూచనలు, ఇచ్చిన అధికారులు సిద్ధిపేట జిల్లాలో మొత్తం ఇరవై ఆరు 108 అంబులెన్సు లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ.ఎమ్.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ తో అనుసంధానం తో సేవలందిస్తున్నది. మంగళవారంనాడు సంస్థ తరపునుంచి శ్రీ కిషోర్ రాష్ట్ర నాణ్యత విభాగ శాఖ (క్వాలిటీ డిపార్ట్మెంట్) తనిఖీ అధికారి, ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీ షేక్ జాన్ షాహిద్ మరియు జిల్లా కోఆర్డినేటర్ శ్రీ హరి రామ కృష్ణ, దౌల్తాబాద్ లోని 108 అత్యవసర సేవల అంబులెన్స్ వాహనాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, అంబులెన్స్ లోని పరికరాలు పనితీరును, రికార్డులను పరిశీలించారు, మరియు సిబ్బంది పనితీరు బాగుందని ప్రశంసించారు ఈ తనిఖీ కార్యక్రమం నందు సిబ్బంది తమతమ అనుభవాలు పంచుకున్నారు మరియు అధికారులు సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు మరియు క్షతగాత్రులకు అవసరమైన సేవలందించాలని తెలిపారు, అత్యవసర సమయంలో నిర్లక్ష్యం చేయకూడదు అని చెప్పారు. దౌల్తాబాద్ 108 సిబ్బంది ఈఎంటి దేవేందర్, పైలట్ నర్సింలు పాల్గొన్నారు

# రైల్వే హాల్టింగ్ ఇవ్వాలి



- రైల్వే సహాయ శాఖ మంత్రికి ఎంపీ రఘునందన్ రావు వినతి

సిద్దిపేట్ టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి :

మెదక్ పార్లమెంటు మీదుగా వెళ్తున్న రైళ్లలో పార్లమెంటు పరిధిలోని శంకర్ పల్లి వద్ద పలు రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు కేంద్ర రైల్వే సహాయ శాఖ మంత్రి సోమన్నకు ఆర్డినెన్సు ఫ్యాక్టరీ యూనియన్ ప్రతినిదులతో కలిసి డిల్లీలోని ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ... శంకర్ పల్లి మీదుగా వెళ్ళే మచిలీ పట్నం బీదర్, హుస్సేన్ సాగర్, రాయచూరు, ఎస్.ఎస్.ఎస్. హుబ్లీ, ముంబయి, ఎల్.టి.టి. విశాఖ పట్నం, విజయపుర ఎక్స్ప్రెస్ రైళ్ళను ఆపాలని కోరారు. దీనిద్వారా ఇక్కడి ప్రాంత ప్రజలతో పాటు, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పని చేసే ఉద్యోగులకు సైతం రైలు సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల రవాణా మరింత మెరుగవుతుందన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

# బాల కార్మికునికి పని నుంచి విముక్తి

- మెకానిక్ షాప్ యజమాని యాదగిరి పై కేసు నమోదు
- దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు వెల్లడి

సిద్దిపేట్ టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి :

బాల కార్మికునికి పని నుంచి విముక్తి కల్పించిన ఘటన దుబ్బాక పట్టణంలో బుధవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని బాంబే కమ్యూనికేషన్ మీసేవ కేంద్రం సమీపంలో పెంటం యాదగిరి అనే వ్యక్తి నరసింహ మెకానిక్ వర్క్స్ పేరుతో ఒక దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. దానిలో 17 సంవత్సరాల బాలుడు పనిచేస్తున్నాడు. దీంతో బాల కార్మికుడు పనిచేస్తున్నాడనే సమాచారం అందుకున్న సిద్దిపేట జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ వికార్ బాబా ఆధ్వర్యంలో కార్మిక శాఖ అధికారులు ఆపరేషన్ ముస్కాన్ 11లో భాగంగా కార్మిక శాఖ అధికారులు, స్థానిక పోలీసుల సహకారంతో మెకానిక్ షాప్ పై దాడి చేసి, దానిలో పనిచేస్తున్న 17 సంవత్సరాల బాల కార్మికునికి విముక్తి కల్పించారు. కార్మిక శాఖ అధికారి వికార్ బాబా ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాల కార్మిక సంరక్షణ చట్టం ప్రకారం మెకానిక్ షాప్ యజమాని యాదగిరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కీర్తిరాజు తెలిపారు.




# మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



- పది ఏండ్ల బిఆర్ఎస్ ఒక రేషన్ కార్డు ఇవ్వలేదు..
- ఇరుకోడు గ్రామంలో సీఎం, మంత్రుల ఫోటోలకు మహిళల పాలాభిషేకం

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట జూలై30 :

పది ఏండ్ల పాలనలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం లో 20 నెలల్లోనే కొత్త రేషన్ కార్డులను అందజేసామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుస్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కేదారి సదాశివరెడ్డి అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో రేషన్ కార్డుల ప్రొసీడింగ్ లను అందజేసిన సందర్భంగా బుధవారం సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ల ఫ్లెక్సీ కి ఆయన ఆధ్వర్యంలో గ్రామ మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 19 నెలల పాలనలో ఎన్నో అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా రేషన్ కార్డుల ను అందజేయడం జరిగిందన్నారు. రూరల్ మండలంలో 972 మందికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, వారందరికీ సన్నబియ్యంతోపాటు, ఉచిత కరెంట్, 500 గ్యాస్ పథకాలను వర్తింప చేస్తామన్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా కేటీఆర్ కెసిఆర్ మనవడు ఏ బియ్యం తింటాడో ప్రజలందరూ అదే బియ్యం తింటారని చెప్పి, మోసం చేశారని కానీ తాము అందరికీ సన్నబియ్యం అందజేశామని అన్నారు. మహిళలు అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని ఎలక్ట్రికల్ వెహికల్స్ తో పాటు, సంగారెడ్డిలో పెట్రోల్ బంకును సైతం మహిళలు నడుపుతున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను కేంద్రం అడ్డుకుంటుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బుస్సాపూర్ మాజీ సర్పంచ్ కేదారి సదాశివరెడ్డి,మండల అధ్యక్షుడు గుర్రం అంజిరెడ్డి, మండల నాయకులు కొడరి మల్లారెడ్డి, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, అంజి రెడ్డి, రాజమొహమద్, దుర్గయ్య, రాజిరెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు మారెడ్డి లత, కిష్టారెడ్డి, మల్లారెడ్డి, బాలకిషన్, మల్లయ్య, రాజు, ఎల్లయ్య,యాదగిరి, బుచ్చయ్య, సుందరయ్య, కొండలరెడ్డి, బాపురెడ్డి, గుమ్మడి శ్రీనివాస్, మల్లారెడ్డి, విష్ణు, భూచక్రధర్ రెడ్డి, మల్లయ్య, మాట్లా బాబు, వీర మల్లారెడ్డి, కృష్ణ, మాట్ల శ్రీకాంత్, రాజశేఖర్, మారెడ్డి బాజీ రెడ్డి , బాబయ్య , కొమురయ్య. మహిళలు మల్లవ్వ, అంజవ్వ, మల్లవ్వ, రేవతి, రజిత, భాగ్యమ్మ, అనిత, మాట్ల మల్లవ్వ, వరలక్మి, కమల,తదితరులు పాల్గొన్నారు..

# మాకు న్యాయం చేయండి అంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు





సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి జులై 30 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం తీసుకొచ్చింది, చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి తాండ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాన్ని ఎంపిక చేశారు, 25 మంది ఇల్లు లేని పేదలను గుర్తించి 25 ఇండ్లు మంజూరు చేశారు దీంతో 15 మంది లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టారు, ప్రభుత్వం ఐదు లక్షలు అందిస్తుండడంతో మరో లక్ష 50 వేల రూపాయలు అదనంగా ఇస్తే ఇల్లు నిర్మించి ఇస్తానని ఝార్ఖండ్ కు చెందిన మమ్మద్ అబ్దుల్ యూనస్ లబ్ధిదారులకు సూచించడంతో వారు అతనిని నమ్మి అతనికి పని అప్పగించా,రు ఇల్లనిర్మాణం ప్రారంభించి బెస్మిట్ లెవెల్, లెంటల్ లెవెల్ వరకు పూర్తి చేశారు, అతనికి ప్రభుత్వం నుండి రావాల్సిన రెండు లక్షల రూపాయలు అతనే తీసుకోవడం జరిగింది, దానికి తోడు సుమారు మరో రెండు లక్షల రూపాయల వరకు ఒక్కొక్క లబ్ధిదారులు అతనికి అందజేశారు, డబ్బులు రాకపోవడంతో మధ్యలోనే పనిని నిలిపివేసి డబ్బులు వచ్చాక ప్రారంభిస్తామని చెప్పి డబ్బులు రాగానే మనిషి కనిపించకుండా పోయాడని ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు వాపోయారు, మిర్జాపల్లి తండాకు చెందిన కవిత, చాంది, కవిత, స్వరూప, రజిత, రాజి, మారోని, పరేగాన్, కమల, బూలి, రేణుక, విట్టల్, లబ్ధిదారులు ఒక్కొక్కరు ప్రభుత్వం నుండి వచ్చిన రెండు లక్షలతో పాటు అదనంగా మరో రెండు లక్షల వరకు కాంట్రాక్టర్కు అందజేసినట్లు వారు తెలిపారు, పని ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటికీ రాకపోవడంతో అతను నివాసం ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి చూడగా ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయినట్టు వారికి సమాచారం రావడంతో గత్యంతరం లేక స్థానిక పోలీసులను వారు ఆశ్రయించారు, అమాయకులైన గిరిజన లబ్ధిదారులను కాంట్రాక్టర్ మోసం చేయడంతో సొంతిల్లు నిర్మించుకుంటున్నామనే ఆశ నిరాశగానే మిగిలిపోతుందని, అప్పుచేసి నిర్మాణం చేపడితే మధ్యలోనే కాంట్రాక్టర్ మోసం చేయడంతో మా పరిస్థితి ఏంటని వారు ఆవేదన వ్యక్తం చేశారు, జార్ఖండ్ కు చెందిన అబ్దుల్ యూనస్ మిర్జాపల్లి తాండ ప్రజలనే కాకుండా మరికొంతమంది దగ్గర కూడా డబ్బులు తీసుకున్నట్టు సమాచారం, మోసం చేసి పోయిన జార్ఖండ్ చెందిన అబ్దుల్ యూనస్సు పట్టుకొని తమకు న్యాయం చేయాలంటూ లబ్ధిదారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు, లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి సంతింటికల నెరవేరాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం తేవడంతో ఎంతో సంతోషపడ్డామని, ఇల్లు లేక పూరి గుడిసెలో నివసిస్తున్న మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఎంతో సంతోషించామని మధ్యలోనే కాంట్రాక్టర్ ఇలా మోసం చేయడం చాలా బాధగా ఉందని వారు ఆపోయారు మోసం చేసిన కాంట్రాక్టర్ ను వెంటనే పట్టుకొని మాకు న్యాయం చేయాలని వారు కోరారు,

# సెల్ ఫోన్ పోయిందా.. పోలీసులకు ఫిర్యాదు చేయండి..

- సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట జూలై 30 :

సిద్దిపేట డివిజన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన 43 సెల్ ఫోన్లను CEIR టెక్నాలజీతో రికవరీ చేసి బుధవారం సిద్దిపేట పట్టణంలోని ఏసిపి కార్యాలయంలో ఏసీపి యం. రవీందర్ రెడ్డి, సంబంధిత బాధితులకు అందజేశారు. 43 మొబైల్ ఫోన్ల విలువ సుమారు రూ.7,50,000 ఉంటుందని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసీపి యం. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్ (CEIR) (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)లో డాటా నమోదు చేస్తే ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. పోయిన ఫోన్ మళ్లీ దొరకదు అనుకున్నాము, కానీ పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లు రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు ఆనందం వ్యక్తం చేసి సిద్దిపేట డివిజన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, దుబ్బాక సిఐ శ్రీనివాస్, డివిజన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గం

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్ బాబు

సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :




ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి ఉద్యమాలే మార్గమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్ బాబు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం చేర్యాల మద్దూరు కొమరవెల్లి దూలిమిట్ట మండలాల రాజకీయ శిక్షణ తరగతులకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్వేషాలు రెచ్చగొట్టి మతాలు కులాల మధ్య గొడవలు సృష్టిస్తూ ప్రజల ఐక్యతను దేశ సమైక్యతను దెబ్బతీస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. జిల్లాలో రైతాంగానికి యూరియా కొరత ఏర్పడిందని దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర విద్వేషపూరితమైన మాటలతో సమస్యను పరిష్కారం చేయకుండా పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరతను సృష్టించి లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సర్వేలు యాత్రలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా సీనియర్ నాయకుడు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్ మావో, నాయకులు ఆలేటి యాదగిరి, బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణారెడ్డి, అత్తిలి శారద, దాసరి ప్రశాంత్, జాలిగాపు శిరీష, రాళ్ల బండి నాగరాజు, ఎండి షఫీ, పోతిరెడ్డి రాజు, తేలు ఇస్తారి, బక్కిలి బాలకిషన్, పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వాడొద్దు..

- సెలెస్టియల్ హైస్కూల్ విద్యార్థుల ర్యాలీ

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట జూలై 30 :

టొబాక్కో ఫ్రీ స్కూల్ చాలెంజ్'లో భాగంగా బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సెలెస్టియల్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ తీశారు. పొగ పీల్చరాదని.. పొగాకు ఉత్పత్తులతో ఆరోగ్యానికి హాని అంటూ నినాదాలు చేశారు. అంతకుముందు పాఠశాలలో నాటక, వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు వై.హన్మంతరెడ్డి, బి.శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ కె.విక్రమ్‌రెడ్డి సంతోషం పాల్గొన్నారు.




# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- 36 వేల 280 రూపాయల నగదు స్వాధీనం
- ఏడుగురుపై కేసు నమోదు
- దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు వెల్లడి

సిద్దిపేట టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి : పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపారు. బుధవారం రోజున దుబ్బాక మండలం ఆకారం గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయం వద్ద ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్న విషయాన్ని నమ్మదగిన సమాచారం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది వారిపై దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుండి 36 వేల 280 నగదు రూపాయలు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాదినపరుచుకున్నారు. పేకాట ఆడుతున్న వారిలో ఆకారం గ్రామం చెందిన ముగ్గురు, చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన ఇద్దరు, కూడవెల్లి గ్రామానికి చెందిన ఒకరు, ఏనగుర్తి గ్రామానికి చెందిన ఒకరిగా గుర్తించారు. వారిని పోలీసు స్టేషన్ తరలించి వారిపై కేసు నమోదు చేశారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా పేకాట ఆడితే పోలీసులకు సమాచారం అందించాలని అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

# జిల్లా మంత్రి గా జిల్లా అభివృద్ధి పై అక్కసు వెళ్లిబుచ్చడం తన అవివేకానికి నిదర్శనం

**- రాష్ట్ర పార్టీ కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట జూలై 30:**

జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ జిల్లా అవసరాలపై కనీస అవగాహన లేకుండా మాట్లాడటం చాలా భాధాకరమని.. అలాంటి వ్యక్తి జిల్లాకు రావడం జిల్లా ప్రజల దురదృష్టంగా భావిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండు భూపేష్, మోహన్ లాల్, కాముని శ్రీనివాస్ లతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు సార్లు సిద్దిపేటకు వచ్చిన మంత్రి వివేక్ ఒకసారి 1000 పడకల ఆసుపత్రి అవసరమా అని, రెండవ సారి వచ్చినపుడు మల్లన్నసాగర్ వృథా అని మాట్లాడటం చూస్తుంటే జిల్లా అభివృద్ధి చేయడానికి వస్తున్నాడా.. అభివృద్ధి నిరోధకుడిగా వస్తున్నాడా ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రిగా వస్తే అవసరాలు తీరుతాయని జిల్లా ప్రజలు ఆశపడ్డారన్నారు. కానీ ఆయన మాటలు చూస్తుంటే జిల్లా ప్రజలపై కక్ష సాధింపు ధోరణితో వస్తున్నట్లు అర్థమౌతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ అసత్యాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిందని, ఇంకా అదే పంథాను కొనసాగిస్తూ ప్రజలను మళ్లీ మోసం



చేస్తుందన్నారు. మల్లన్నసాగర్ అవసరం లేకుంటే సీఎం రేవంత్రెడ్డి గంధమల్ల రిజర్వాయర్ కు నీళ్లు ఎట్లా తీసుకుపోతానని చెప్పాడని, అదే విధంగా హైదరాబాద్ కు త్రాగునీరు ఎలా తీసుకెళ్తానని చెప్పారో చెప్పాలని డిమాండ్ చేశారు. సిద్ధిపేటతో పాటు మేడ్చల్ మల్కాజ్గిరి, హైదరాబాద్, యాదాద్రి భువన గిరి, జనగామ జిల్లాలకు త్రాగునీరు అందిస్తున్న గొప్ప ప్రాజెక్ట్ మల్లన్నసాగర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ది కోసమే తప్ప ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన లేదని మంత్రి వివేక్ మాటలతో తేటతెల్లమైందన్నారు. గతంలో సిద్దిపేట ప్రజలు తన తండ్రి వెంకటస్వామిని ఎంపీగా గెలిపించారని, కనీసం తండ్రి బాటల నడిచి ఇక్కడి ప్రజల రుణం తీర్చుకోవడానికైనా పని చేయాల్సింది పోయి అసత్యాలు మాట్లాడటం తగదన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కృషితో జిల్లా ఏర్పడి అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణకు గుండెకాయ లాగా ఉండే సిద్ధిపేటలో 1000 పడకల ఆసుపత్రి కడితే కాంగ్రెస్ వాళ్ల కండ్లు మండుతున్నాయన్నారు సిద్దిపేట 1000 పడకల ఆసుపత్రి చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి వైద్యం పొందేందుకు ఎంతో అనువుగా ఉందన్నారు. ఆ ఆసుపత్రికి అవసరమయ్యే మరో 40 కోట్లు తెస్తే ప్రజలకు అందుబాటులోకి వస్తుందని, ఆ నిధులు తెచ్చే దమ్ము ధైర్యం కాంగ్రెస్ వాళ్లకు లేదన్నారు. ప్రతి రోజు గ్రామ స్థాయిలో ఉండే ఆశా కార్యకర్తతో కూడా టెలీ కాన్ఫరెన్స్ లో మాట్లాడి వైద్య సదుపాయాలు అందించిన చరిత్ర వైద్యశాఖ మంత్రిగా హరీశ్ రావుది అన్నారు. ఒక్క డబుల్ బెడ్ రూమ్ కట్ట లేదని మంత్రి వివేక్ అబద్దాలు మాట్లాడారని, జిల్లాలో మొత్తం 11,678 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి, ఒక్క రుపాయి లేకుండా ఉచితంగా పేదలకు అందించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదన్నారు. ఎరువుల కోసం రైతులు అడిగితే.. ఎరువుల కొరతే లేదని మంత్రి సమాధానం చెప్పారని, ఒకసారి దుకాణాల ముందు చెప్పుల లైన్లు చూడాలన్నారు. గత పదేండ్లలో ఎనాడూ ఎరువుల కొరత, విత్తనాల కొరత లేదన్నారు. ఇలాగే ఇంఛార్జ్ మంత్రి వివేక్ మాట్లాడితే జిల్లా ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పిఏసిఎస్ చైర్మన్ లు కోల రమేష్, కనకరాజు, ఎడ్ల సోమిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, మెడికాయల వెంకటేశం, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, జంగిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నేతలకు లేదు

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, జూలై 30:**

మంత్రి వివేక్ వెంకటస్వామిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మండిపడ్డారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రాజెక్టుల నిర్మాణానికి కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాణహిత-చెవెళ్ల ప్రాజెక్టును ప్రతిపాదించగా, కేసీఆర్ దానిని పక్కనపెట్టి కాలేశ్వరం ప్రాజెక్టును చేపట్టారని తెలిపారు. కాళేశ్వరం పేరిట లక్షల కోట్ల రూపాయలు దండుకుని, తెలంగాణ ప్రజల కంటే కల్వకుంట్ల కుటుంబానికి మేలు చేసారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేస్తుంటే, ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారు. గత 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని వాళ్లే ఇప్పుడు తాము ఇచ్చినట్లు అబద్ధాలు చెబుతున్నారని, ప్రజలు ఈ పచ్చి అబద్ధాలను నమ్మరని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించాలనుకుంటోందన్నారు. మంత్రి వివేక్ పై ఇంకోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాదారి మధు, గాయాజుద్దీన్, హర్షద్, రాజిరెడ్డి, రవితేజ, మునీరుద్దీన్, స్నేహిత్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ కావడం అభినందనీయం..

**- కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట ప్రతినిధి; జూలై 30 :**

సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్, సిద్దిపేట లో సీ ఈ సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎండి ఇస్మాయిల్ అండర్ 18 కేటగిరి షాట్ పుట్ క్రీడలో జిల్లాస్థాయి ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ పొందడం జరిగినది మరియు బై పీ సీ ప్రథమ సంవత్సరము కు చెందిన అవినాష్ అండర్ 16కేటగిరి లో 100 మీటర్స్ రన్నింగ్ లో జిల్లాస్థాయి ప్రథమ స్థానం పొంది గోల్డ్ మెడల్ సాధించడం జరిగినది. ఎంపిక కాబడిన ఈ ఇద్దరు క్రీడాకారులు ఆగస్టు 3 మరియు నాలుగవ తేదీలలో హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సిద్దిపేట జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించబోతున్నారు. ఈ రోజు కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి గారి చేతుల మీదుగా ఇద్దరు విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది అనంతరం ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో విద్యార్థులు సెలెక్ట్ కావడం అభినందనీయమని విద్యార్థులు ప్రతి ఒక్కరు క్రీడలకు సంబంధించిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని భవిష్యత్తులో ఉద్యోగాలకు ఈ సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని అలాగే కళాశాల విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ , అధ్యాపకులు దేవయ్య, సుధాకర్ రెడ్డి , స్టూడెంట్ కౌన్సిలర్ కనక చంద్రం , స్పోర్ట్స్ ఇంచార్జ్ అశోక్ , నేషనల్ కబడ్డీ రిఫరీ వెంకటేష్ మరియు అధ్యాపకులు రాజ్యలక్ష్మి ,షాహనా కౌసర్, సంటా శ్రీనివాస్ రెడ్డి , శ్రీకాంత్, వెంకటరమణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దరిపల్లి నగేష్, శ్రీకాంత్, కొమురయ్య, సత్యనారాయణ ప్రసాద్, దాస్, రఘురాజ్, గంగాధర్, రాజశేఖర్ విజయభాస్కర్, చక్రవర్తి, బేతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# హుస్నాబాద్ పట్టణంలో మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన

**- 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఘనంగా నిర్వహించిన మెప్మా ఫెస్టివల్**

**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్, జూలై 30:**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో బుధవారం రోజు మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకాలకు ప్రత్యేక ఫెస్టివల్ నిర్వహించబడింది. ఈ వేడుకలు హుస్నాబాద్ మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో ఎంతో ఉత్సాహభరితంగా జరిగాయి. మహిళా సంఘాల సభ్యులు తాము తయారుచేసిన వివిధ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ ఉత్పత్తుల్లో: తినుబండారాలు, పిండివంటలు, మొక్క పిండితో తయారుచేసిన ప్లేట్లు, కప్స్, కూరగాయలు, గాజులు, బట్టలు, డ్రెస్ మెటీరియల్స్, తదితర వస్తువులు విస్తృతంగా ప్రదర్శింపబడ్డాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ -> "పట్టణ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి ఇందిరా మహిళా శక్తి, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి వంటి పథకాల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నాం. ఈ ఏడాది హుస్నాబాద్ పట్టణంలోని మొత్తం 503 సంఘాల్లో, 23 సంఘాలకు రూ.2 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగింది," అని తెలిపారు. అలాగే, మహిళలు స్వయం ఉపాధికి దోహదపడే విధంగా అన్ని రంగాల్లో ముందుండి ఆర్థికంగా ఎదగాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా మహిళలు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ, స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేస్తుండటం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. పట్టణ అభివృద్ధిలో మహిళల పాత్ర మరింత బలపడేలా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎంసీ సంతోషిమాత, మేనేజర్ సంపత్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు ఓబిలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొని ఫెస్టివల్‌ను విజయవంతం చేశారు.




# అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి



**- డిఎంహెచ్ఓ డా. ధనరాజ్**

**సిద్దిపేట టైమ్స్ - చిన్నకోడూరు :**

సమయపాలన పాటిస్తూ ఓపి సర్వీసెస్, ఐపి సర్వీసెస్ మెరుగు పర్చుకుని ప్రజలందరికీ అత్యుత్తమ సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.హెచ్.ధనరాజ్ ఆదేశించారు. చిన్న కోడూరు, ఇబ్రహీంనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పని తీరును పరిశీలించారు. సమయపాలన పాటిస్తూ ఓపి సర్వీసెస్, ఐపి సర్వీసెస్ మెరుగు చేసుకుని ప్రజలందరికీ అత్యుత్తమ సేవలు అందించాలని, గర్భిణీల సర్వీసులపైన ప్రత్యేకమైన శ్రద్ధ వహించి, గర్భిణీ సేవలైన రెండవ చెకప్, మూడవ చెకప్, నాలుగో చెకప్ సమయానుకూలంగా నిర్వహించి, ఐరిస్క్ గర్భిణీలను నిర్ధారించుకొని ప్రత్యేక సేవలు అందించాలని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా పిల్లలకు 100% ఇమ్యునైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్రంలోని వ్యాక్సిన్ల నిల్వను పరిశీలించి రికార్డులను మెయింటైన్ చేయాలని, టెంపరేచర్ మెయింటినెన్స్ చేయాలని ఆదేశించారు. మందుల నిలువలను పరిశీలిస్తూ, అన్ని రకాల మందులను ముఖ్యంగా కుక్క కాటు, పాము పాముకాటుకు సంబంధించిన వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న పేషంట్ల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య, క్షేమ సమాచారం తెలుసుకొని కొన్ని సూచనలు చేశారు.

అదేవిధంగా వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణ మరియు నియంత్రణ, డ్రైడే పాటించాలని ,పరిసరాల పరిశుభ్రత పైన ప్రజలకు అవగాహన కలిగించాలని ఆదేశించారు. అసంక్రమిక వ్యాధుల కార్యక్రమంలో రక్త పోటు, మధుమేహము స్క్రీనింగ్ చేయాలని ఆదేశించారు. రక్త రక్తపోటు మధుమేహంకి సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుకొని వ్యాధిగ్రస్తులకు సమయం లో సరఫరా చేయాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ విజయకృష్ణ, డా.ఐశ్వర్య మరియు వైద్య సిబ్బంది, ఫార్మసీ అధికారి ప్రభాకర్, నర్సింగ్ ఆఫీసర్ గాలమ్మ, పాపయ్య పాల్గొన్నారు.






# మున్సిపల్ కార్యాలయం లో ఉచిత వైద్య శిబిరం

**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**

100 రోజుల కార్యక్రమాల కార్యచరణలో భాగంగా బుధవారం రోజు హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపు ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ కమిషనర్ టీ మల్లికార్జున్ హాజరైనారు. మునిసిపల్ అధికారులకు, వార్డ్ ఆఫీసర్లకు, ఆఫీస్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కి,శానిటేషన్ సిబ్బందికి, వాటర్ సప్లై సిబ్బందికి,మెప్మా రిసోర్స్ పర్సన్స్ కి బి.పి, షుగర్, మరియు గుండెకి సంబంధించిన ECG,2D Echo టెస్టులు చేశారు.ఈ శిభిరంలో 380 మందికి ఆసుపత్రి వైద్యులు, జనరల్ సర్జన్ తహా వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ECG , 2D ECHO పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేశారు. అనంతరం మున్సిపల్ ఉద్యోగులకి CPR training Session నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మరియు మున్సిపల్ కమిషనర్ టి మల్లికార్జున్ మాట్లాడుతూ.... మున్సిపల్ ఉద్యోగులకి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యం తో ఈ ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో మేనేజర్ పి సంపత్ రావు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోటకర్ణాకర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్,సంజీవ్ , శ్రీకాంత్, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాగిళ్ళపూర్ గ్రామ చెరువులో మృతదేహం లభ్యం

**- మరో నిండు ప్రాణం బలి...పోలీసుల నిర్లక్ష్యమే కారణమా...!**

**- వరుస సంఘటనలతో ఉలిక్కిపడ్డ మద్దూరు మండలం**

**- ములుగు మండలం పోలీస్ స్టేషన్ ముందు మృతుని బంధువులు,గ్రామస్తులు ఆందోళన**

**సిద్దిపేట టైమ్స్, మద్దూరు, జులై 30:**

మద్దూరు మండల వ్యాప్తంగా శాంతిభద్రతలు గాడి తప్పయని అంటే వరుసగా జరుగుతున్న హత్యలతో అవుననే సమాధానం వినిపిస్తుంది. వరుస సంఘటనలతో రోజురోజుకు నేరాలు పెరుగుతుంటే శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు పోతున్నాయి.మొన్నకాళ్లు కాడికి కన్యానందం చేసిన అత్తను అల్లుడు అతికిరాతకంగా నరికి చంపి హత్య చేసిన సంఘటన మరువకముందే మండలంలోని గాగిళ్ళపూర్ గ్రామ చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన మరో సంఘటన చోటుచేసుకుంది.ఈ సంఘటనలతో ఉమ్మడి మద్దూరు మండలం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.గాగిళ్ళపూర్,ములుగు మండల కేంద్రాలకు చెందిన రెండు గ్రామాల స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం కేంద్రానికి చెందిన తిగుల్ల నెహ్రూ అదే మండల కేంద్రంలోని ఐకెపి(ఇందిరా క్రాంతి పథకం) కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే నెహ్రూ సోమవారం డ్యూటికి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో మంగళవారం నెహ్రూ సోదరుడు ములుగు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.దీనిపై పోలీసులు సకాలంలో స్పందించకపోవడంతో తిగుల్ల నెహ్రూ గాగిళ్ళపూర్ గ్రామం పెద్ద చెరువుతో శవమై బుధవారం తేలాడు.స్థానికుల అంచనా ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో చంపి వేసిన తరువాత, మృతుడి కాళ్లు చేతులు తాడుతో కట్టేసి బయటపడకుండా ఉండడానికి బరువైన బండ రాల్లను కట్టి చెరువులో పడివేసినట్లు తెలుసుంది.పోలీసుల రోజువారి పెట్రోలింగ్ నిర్లక్ష్యం మరియు నిఘా వైఫల్యాల వల్ల నిండు ప్రాణం బలైనట్లు కళ్ళకు కనబడుతుంది. ఇది ఇలా ఉండగా ములుగు పోలీస్ స్టేషన్ ముందు మృతుని కుటుంబ సభ్యులతో గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ములుగు ,మద్దూరు పోలీసుల నిర్లక్ష్యాలతో రెండు వేరు వేరు ఘటనల్లో రెండు నిండు ప్రాణాలు బలైపోయాయి. మరో సంఘటన చోటు కోకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.దీంతో విషయం తెలుసుకున్న మద్దూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీంతో ఆధారాలను సేకరిస్తున్నారు.

# జేఏసీ ఇచ్చే పిలుపును ప్రజల పిలుపుగా భావించాలి




**- జేఏసీ చైర్మన్ డాక్టర్ పరమేశ్వర్**

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:**

చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన కార్యక్రమాల లో భాగంగా జేఏసీ ఇచ్చే ప్రతి పిలుపును ప్రజల పిలుపుగా భావించి ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల కోరిక ఆకాంక్షను నెరవేర్చడమే రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ ప్రధాన ధ్యేయమని అన్నారు. చేర్యాల ప్రాంతం సామాజిక రాజకీయ నేపథ్యం పరిపాలన యొక్క గొప్పతనాన్ని రేపటి తరాలకు కళ్లకు కట్టినట్లుగా చూపిస్తూ ఆస్వాదించడానికి మాత్రమే ఆగస్టు 12న విద్యాసంస్థల బందుకు పిలుపునిస్తున్నామని అన్నారు. ఈ బందులో నాలుగు మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ విద్య సంస్థల బందుకు ఉపాధ్యాయులు యాజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ బందు పిలుపును ప్రజల పిలుపుగా భావించి అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, పిల్లి చంద్రం, కత్తుల భాస్కర్ రెడ్డి, జంగిలి యాదగిరి, పోలోజు వెంకటాద్రి, పొన్నబోయిన మమత, కుడిక్యాల బాలమోహన్, వలబోజు నరసింహాచారి, పెండ్యాల రాజు, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, కవ్వం నారాయణరెడ్డి, గడిపే రవి, కర్రె నర్సిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్

**విధానాన్ని అమలు చేయాలని హైకోర్టు తీర్పుపై మెదక్ హవేలిఘనపూర్.2003 సంఘ నాయకులు హర్షం**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి జులై 30 :**

డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు 20 ఏళ్లుగా పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ హైకోర్టులో కేసు వేయగా మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై PRTUTS TS డీఎస్సీ 2003 మహిళా ప్రతినిధుల జిల్లా బాధ్యులు సంతోషి కుమారి , త్రిజేత, విమల, మీనా, విశ్వరూప హర్షం వ్యక్తం చేశారు . బుధవారం రోజు వారు మెదక్ జిల్లా కేంద్రం లో మాట్లాడుతూ...ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం దక్కిందని ఈ తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేలా చూడాలని వారన్నారు ప్రభుత్వంలో అనాలోచిత విధానాలతో నియామకాలు ఆలస్యం అయ్యాయన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పుకు అనుగుణంగా ఉపాధ్యాయులు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వెంటనే జీవోలను విడుదల చేయాలని వారు కోరారు



https://siddipettimes.com
సిద్ధిపేట టైమ్స్
తెలుగు దినపత్రిక
గురువారం | హైదరాబాద్
31-07-2025
http://siddipettimes.com



# స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతి పొందిన మెదక్ ఆర్ డి ఓ రమాదేవి



**-మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసి పూల మొక్క అందించిన రమాదేవి**
**- శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి జులై 30 :**

స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్గా మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి లభించింది. ఇటీవల ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్లగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46 మందికి పదోన్నతి కల్పించింది. ఇందులో మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి రావడం పట్ల వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన రమాదేవికు జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతలను మరింత రెట్టింపు చేస్తుందని రెవెన్యూ పరంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడంలో రమాదేవి సేవలు. అభినందనీయమన్నారు

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం విద్యార్థిని దీపిక



**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:**

మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన గూడెపు దీపిక ప్రస్తుత సమాజంలో నిజాయితీకి నిలువెత్తు నిదర్శమని పోలీస్ ఉన్నతాధికారులు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వారు మాట్లాడుతూ బాసర ట్రిబుల్ ఐటీ లో విద్యాభ్యాసం చేస్తున్న దీపిక నిజామాబాదు నుండి బస్సులో ప్రయాణిస్తుల క్రమంలో ఒక మొబైల్ ఫోన్ దొరకగా స్వార్ధాన్ని పక్కనపెట్టి ఆ సెల్ ఫోనును చేర్యాల పోలీసులకు అందజేసిన క్రమంగా ఆమె నిజాయితీని వారు అభినందించారు. అలిగిడిని గుర్తించి వెంటనే ఫోన్ మాలికుడిని గుర్తించి పోలీసులు ఫోనును అతనికి అప్పగించారు. ప్రస్తుత సమాజంలో యువతకు దీపిక ఆదర్శంగా నిలుస్తుందని యువతలో నైతిక విలువలు ఏర్పడాలని అన్నారు. బాధ్యతయుతంగా వ్యవహరించిన దీపిక విద్యారంగంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని వారు ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# బాలుర ఉన్నత పాఠశాలలో రోబోటిక్స్ శిక్షణ



**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) హుస్నాబాద్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థులకు సోహం అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో రోబోటిక్ ల్యాబ్ లో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని రోబోటిక్ ఇన్స్ట్రక్టర్ వంశీ శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన విద్యార్థులకు 25 మందికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వాసుదేవ రెడ్డి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డి మార్కండేయ , కే శ్రీధర్ సువర్ణ లీల సుభాష్ వంశీ మరియు పిడి శ్రీనివాస పొల్గొన్నారు.

# బాలుర ఉన్నత పాఠశాలలో రోబోటిక్స్ శిక్షణ




# ఉచిత న్యాయసేవా సహాయంపై అవగాహన

**సిద్దిపేట టైమ్స్ జహీరాబాద్ జూలై 30:**

జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని పస్తాపూర్ మైనారిటీ గురుకుల బాలికల వసతి గృహ విద్యార్థులకు సీనియర్ సివిల్ జడ్జ్, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి ఉచిత న్యాయ సేవా సహాయం పై అవగాహనా సదస్సు నిర్వహించి, విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థినులు చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కోకుండ ఉండడానికి, ఒకవేళ సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. బాలికల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, వారు కఠిన శిక్షలకు లోనవుతారనితెలియ జేశారు. కార్యక్రమంలో మోటార్ వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, సైబర్ క్రైమ్స్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజెప్పాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏజీపి దత్తాత్రేయ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి , సోమశేఖర్, విజయ్ కుమార్, తుల్జారాం, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్,వసతి గృహ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సిజిఎఫ్ నిధులతో ఆలయ పనులు పూర్తి చేయాలి





**- కూడవెల్లి ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తా**
**- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**సిద్దిపేట టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి :**

బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం విడుదల చేసిన సిజిఎఫ్ నిధులతో పనులు పూర్తి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం దేవాదాయ ఎస్సీ ఓం ప్రకాష్, ఎండోమెంట్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ... కూడవెల్లి దేవస్థానానికి గత ప్రభుత్వంలో మంజూరు అయినటువంటి సిజిఎఫ్ నిధులతో పనులు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. రామలింగేశ్వర స్వామి వారికి ప్రతి ఏటా మాఘ అమావాస్య రోజున భక్తులు తండోపతండాలుగా విచ్చేసి ఆ మహాశివుని దర్శించుకుంటారన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అసౌకర్యాలు ఉండకుండా, ఆలయంలో, ఆలయ ప్రాంగణంలో అన్ని సౌకర్యాలను సమకూర్చుట కోసం ఎండోమెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి వారికి ప్రత్యక్షంగా పరిశీలింప చేశారు. అనంతరం అధికారులు ఆలయాన్ని పునర్నిర్మించడానికి, ఆలయ ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడానికి పరిశీలించి నమూనాను స్వీకరించారు. ఎండోమెంట్ అధికారులను ఆలయాన్ని బహు సుందరంగా ఆర్కిటెక్ చేయించాలని, ఆలయం నిర్మాణంలో ఎలాంటి రీమార్కులు లేకుండా పూర్తి రాతి కట్టడంతో నిర్మించాలని కోరారు. సమీక్షా సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఇతర అధికారులను, నాయకులను, ప్రజా ప్రతినిధులను మర్యాదపూర్వకంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ సన్నిధిలోకి ఆహ్వానించారు. సమీక్ష సమావేశం అనంతరం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య లను ఆలయ అర్చకులు సాకేత్ శర్మ శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉషాయ్యగారి రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాష్, మాజీ జడ్పిటిసి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, నగరం రవి తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి






**-సిద్దిపేట జిల్లా డిఎంహెచ్ ఓ డాక్టర్ ధనరాజ్**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట , జులై 30:**

స్క్రీనింగ్ , కుటుంబ సంక్షేమ కార్యక్రమాలలో తక్కువ ప్రగతి సాధించిన వైద్య అధికారులు, సూపర్వైజర్ల పనితీరు మెరుగుపరుచుకోవాలని డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో పనిచేస్తున్న వైద్యాధికారులు ,సూపర్వైజర్లతో, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన,ఆరోగ్య కార్యక్రమాల పనితీరుపైన వైద్య అధికారులతో డిఎంహెచ్ ఓ డాక్టర్ ధనరాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనరాజ్ మాట్లాడుతూ వైద్యాధికారులు, సిబ్బంది ప్రత్యేక ప్రణాళికతో, ఆరోగ్య కార్యక్రమాల పనితీరును మెరుగుపరుచుకోవాలని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణీ స్త్రీల నమోదు, ఏ.ఎన్.సీ ప్రొఫైల్ చేసుకోవాలని, ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ, నాలుగు సార్లు గర్భిణీ స్త్రీల పరీక్షలు, బర్త్ ప్లానింగ్ నిర్వహించాలని ఆయన అన్నారు. లిస్ట్ ను ఆరోగ్య కేంద్రంలో డిస్ ప్లే చేయాలని, ఈ డి డి ప్రకారం సుఖ ప్రసవం జరిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హైరిస్క్ గర్భిణి స్త్రీలను 102 ద్వారా అన్ని సదుపాయాలు ఉన్న ఆసుపత్రికి పంపించాలని సూచించారు. వైద్యాధికారులు యాప్రాన్ (ఏ.పి.ఆర్.ఎన్ తప్పకుండా ధరించాలని అన్నారు. వైద్యసిబ్బంది అత్యవసర సెలవు కొరకు, పై అధికారులకు ముందస్తు సమాచారం అందించి అనుమతి తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ,ప్రతి మంగళవారము శుక్రవారం డ్రైడేను పాటించాలని , వ్యాధుల తీవ్రతలను బట్టి మెడికల్ క్యాంపులు నిర్వహించుకోవాలన్నారు. ఇంటింటికి తిరుగుతూ ఫీవర్ సర్వే నిర్వహించాలని, రాపిడ్ కిట్స్ అందుబాటు లో ఉంచుకోవాలని, ఆరోగ్య కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేసుకోవాలని, అన్ని ఆరోగ్య కేంద్రంలో రక్త శాంపిల్స్ సేకరించి టీ హబుకు పంపించాలని వెల్లడించారు. అక్యూట్ డయేరియల్ డిసీజెస్ (నీళ్ల విరోచనాలు, అతిసార వ్యాధి, గ్యాస్ట్రో ఎంట్రైటిస్ మీద ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని సూచించారు. ఈ హెచ్ ఐ ఎం ఎస్, ఓపి ఎంట్రీలు నిర్వహించాలని, ఆరోగ్య కేంద్రంలో మెటర్నల్ చైల్డ్ డెత్ రివ్యూ నిర్వహించుకోవాలని, వైద్య అధికారులకు సూచించారు. టెలి మెడిసిన్ ద్వారా ప్రజలకు సేవలు అందించాలని, మూమెంట్ రిజిస్టర్ మెయిన్ టెన్ చేయాలని, గడువు ముగిసిన మందులు ఉండకుండా చూసుకోవాలన్నారు. కుక్క కాటు పాము కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ లను అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మెరుగుపరిచేందుకు డ్యూలిస్టులు ఉంచుకోవాలని, డ్యూ లిస్టులను అనుసరించి, పిల్లలకు 100% వ్యాక్సిన్ వేయడం సులభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ రేవతి ,డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఆనంద్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నారాయణరావు, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ వైద్యాధికారులు సూపర్వైజర్లు,డిప్యూటీ ఎస్.ఓ ,డిపిఓ , ఎంటమాలజిస్ట్, డెమో నవీన్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు దళిత మంత్రి రాకతో దొరల దుకాణం బంధు అవుతున్న ఉద్దేశంతోనే చిల్లర విమర్శలు



**- ప్రాజెక్టుల నిర్మాణానికి పునాది వేసింది స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పునాది**
**- సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న పథకాల గురించే మంత్రి వివేక్ వివరిస్తున్నారు**
**- మంత్రినీ విమర్శిస్తే గట్టిగా ఎదుర్కొంటాం**
**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు బొమ్మల యాదగిరి**

**సిద్దిపేట టైమ్స్, ప్రతినిధి, జులై 30:**

మంత్రి వివేక్ ను విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు సిద్ధిపేట కాంగ్రెస్ బొమ్మల యాదగిరి అన్నారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నేత కలిముద్దీన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగ రాజు లతో కలిసి బొమ్మల యాదగిరి మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదు అని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు సంకల్పిస్తే కావాలని కేసీఆర్ కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు అని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరిట కెసిఆర్ కుటుంబం లక్షల కోట్లు దండుకున్నారు అని అన్నారు. కావాలని ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని బదనాం చేస్తున్నారని మండపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంటే బిఆర్ఎస్ కు మింగుడు పడడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సోమయ్య పలువురు పాల్గొన్నారు.

# కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తాం



**- దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి**
**- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**సిద్దిపేట టైమ్స్ అక్బరుపేట/భూంపల్లి :**

కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మానికి కృషి చేస్తామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య లు అన్నారు. బుధవారం అక్బరుపేట భూంపల్లి మండలంలోని కూడవెల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణం కొరకు దేవాదాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కూడవెల్లి దేవస్థానానికి గత ప్రభుత్వంలో మంజూరు అయినటువంటి సిజిఎఫ్ నిధులతో పనులు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. రామలింగేశ్వర స్వామి కి ప్రతి ఏటా మాఘ అమావాస్య రోజున భక్తులు తండోపతండాలుగా విచ్చేసి ఆ మహాశివుని దర్శించుకుంటారు కావున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,అసౌకర్యాలు ఉండకుండా,ఆలయంలో,ఆలయ ప్రాంగణంలో అన్ని సౌకర్యాలను సమకూర్చుట కొరకు ఎండోమెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి ప్రత్యక్షంగా పరిశీలింప చేశారు.అధికారులు ఆలయాన్ని పునర్నిర్మించడానికి, ఆలయ ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడానికి పరిశీలించి నమూనాను స్వీకరించారు.ఆలయాన్ని బహు సుందరంగా ఆర్కిటెక్ చేయించాలని, ఆలయం నిర్మాణంలో ఎలాంటి రీమార్కులు లేకుండా పూర్తి రాతి కట్టడంతో నిర్మించాలని కోరారు.సమీక్షా సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నితదితర అధికారులను,నాయకులను ప్రజా,ప్రతినిధులను మర్యాదపూర్వకంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ సన్నిధిలోకి ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ దేవాదాయ శాఖ అధికారులు ఎస్సీ ఓం ప్రకాష్, స్తపతి,లింగం మండల రెవెన్యూ తహశీల్దార్ మల్లికార్జున్ రెడ్డి,ఎంపీడీవో జాహుర్, ఎంఈఓ అంజ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, దుబ్బాక పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం,దుబ్బాక మాజీ ఏఎంసీ చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ, కూడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుగుణ,బీఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బుచ్చయ్య,రాజయ్య,పాపాని సురేష్ గౌడ్, కూతురు కుమార్, ప్రశాంత్ గౌడ్, కాలేరు శ్రీనివాస్, యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



